అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

ఆంధ్రపత్రిక

వై.వి.ఆర్. గారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు తలబాధలనునివారించును

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 346 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO శుక్రవారం 22-3-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

మండలికి తెల్పినదే కాశ్మీర్‌పై భారతవిధానం

వీసమైనా మారబోదని నెహ్రూ, పంత్‌ల స్పష్టీకరణ

కామన్వెల్తును వదలాలనే ఆలోచన మంచిదిగాదని ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 20: రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగాన్ని గూర్చి జరుగుతున్న చర్చలో ప్రమేయం పెట్టుకొని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, కాశ్మీర్ విషయంలో భద్రతామండలిలో శ్రీ కృష్ణమీనన్ వివరించిందే, భారత దేశం విధానం అని, దాన్ని భారత ప్రభుత్వం అతిక్రమించదని, ఆ విధానాన్ని శ్రీ జారింగు ముందుగూడా వుంచుతుందని ఖచ్చితంగా చెప్పివేశారు.

ఈ చర్చలో ప్రతిపక్ష సభ్యుడు కాశ్మీరును గురించిన పనక్తిత్రెచ్చారు. క్షణంలో చాలామంది కాశ్మీర్‌పట్ల బ్రిటన్ వైఖరిని అందిస్తూ, ఇక మనం కామన్‌వెల్తులోంచి తొలగడం మంచిదని సూచించారు. కాని శ్రీనెహ్రూకు ఈసూచన నచ్చలేదు. "ఏదోఒకవిషయంమీద వచ్చినకోపంతో మనం ఆనుపరిస్తున్న విధానంలోని ప్రధాన సూత్రాలను మార్చుకోవడం తగదు"ని ఆయన అన్నారు.

చర్చకు జవాబుగా కేంద్రమంత్రి పండిత్ పంత్ సమాధానం ఇచ్చారు. ఆయన కూడా కాశ్మీర్‌విషయమై మాట్లాడారు. "భద్రతాసంఘం ఈ కాశ్మీర్‌ను గూర్చి చర్చించేటప్పుడు అసలు విషయాలను వదిలిపెట్టివేసింది. అయితే, మనం కూడా మనవిధానంఏమిటో స్పష్టంగా అక్కడికి తెలియజేశాము. అందులో ఎటువంటిమార్పు వుండదు"అని ఆయన చెప్పారు.

భద్రతామండలిలో జరిగిన కాశ్మీర్ చర్చఅంతా ఏదోఆపామానిపద్ధతిని జరిగిపోయిందిఅని పండితపంత్ అన్నారు. అంతేగాక, ఈవిషయంలో అభద్రతామండలి, సమితిధర్మాన్నూ, శాసనాలనుగూడా పాటించలేదని, ఆ సూత్రాలన్నీ పూర్తిగా విరుద్ధమైనమార్గంలో పడిచిందనినూడా చెప్పారు.

"దురాక్రమణసేనలు పోతేనే జనవాక్యం"

"కాశ్మీర్‌లో జనవాక్యం జరగాలంటే, కొన్ని షరతులను అంతర్జాతీయ సభలనుపుంది. ఆషరతులనుపాటిస్తే, జనవాక్యం; లేకపోతే లేదు; అని అక్కడ ఖచ్చితంగా పేర్కొన్నారు."

"కాశ్మీర్‌లో జనవాక్యం జరగాలంటే అక్కడినుంచి దురాక్రమణ కారులు ముందుతో లగిపోవాలి. ఆ అవసరం పరిస్థితులుకాలంలోనే కావాలి. ఈ కారణం ఆధారిత్వాత జనవాక్యం సంగతి ప్రశ్నంది. అందాకాలాక్షి"అని నిరాదరం చేశారు.

పాకిస్తాన్‌ప్రజలతో విరోధంలేదు

పాకిస్తాన్ భారతదేశాన్ని గూర్చి పొగడుతున్న స్వేచ్ఛవాదాన్ని, విరోధ ప్రచారాన్ని గూర్చి మాట్లాడుతూ, దీన్ని తూలి మనంగూడా అట్లాచేయడం, భారతీయంకాదని పండిత్ పంత్ హెచ్చరించారు." పాకిస్తాన్ ప్రజలంటే, మనకున్నే మామేగాని విరోధంలేదు. కాని పాకిస్తాన్ ఈసంగతిని గ్రహించక, తెగ్వేషాన్ని, విరోధాన్ని ఇట్లాగేకొచ్చుగాడితే, అందువల్ల ఆపాకిస్తాన్‌కేకీడు మూడుతుంది. అంతేగాక ప్రస్తుతం రీతిగా తయారై పోయుకుంటుంది" అన్నారు.

రాజ్యసభలో ఇప్పటి రెండు రోజులుగా రాష్ట్రపతి ప్రసంగాన్ని గూర్చి చర్చ జరుగుతోంది. నేటితో అది ముగిసింది. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఈ చర్చలో ఒక సందర్భంలో కల్పించుకొని అంతర్జాతీయ సంఘటనలను గురించి. వ్యవహారాలను గురించి మాట్లాడారు. సభ్యులు రాష్ట్రపతి ప్రసంగంలో కొన్ని అంశాలను విమర్శించగల్గినందులకు సంతోషిస్తున్నాము అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంలో ఒక్క సంవత్సరం సంఘటనలు క్లుప్తంగా ఉటంకింపబడి వున్నాయి. వాటిని గూర్చి చర్చ జరిగితే నేనాని, అసలు చిత్రం అంతా కన్పించిందు" అని మెచ్చుకున్నారు.

అంతర్జాతీయ విధానాలకు, దేశం అంతరంగిక విధానాలకు కొంత సంబంధం వున్నదని, ఈ విషయాన్ని జేశారు గాక, విశ్లేషణలు గూడా అర్థం చేసుకోవడం కొంతవరకు మంచిదని ఆయన చెప్పారు. "ఇంతేకాదు గత రెండు మూడు తరాలుగా ఈ దేశం చరిత్ర ఎట్లా నడిచిందో గూడా వీరు అర్థంచేసుకోవాలి. అప్పుడు అన్ని సంగతులు స్పష్టంగా అర్థం అవుతాయి" అన్నారు.

కాశ్మీర్‌పై మీనన్ వాదం

శ్రీ నెహ్రూ తేలా అన్నారు: ఈ చర్చలో చాలామంది, కాశ్మీర్ నుగురించి కామన్‌వెల్తుతో మన సంబంధాన్ని గురించి చాలా చాలా మాట్లాడారు. కాశ్మీర్‌ను గూర్చి ఇప్పటికే చాలా వింటూ వున్నారు. అందువల్ల దాన్ని గూర్చి అట్టే మాట్లాడను. ఈ విషయంలో భద్రతామండలిలో శ్రీ కృష్ణమీనన్ చెప్పవలసిందంతా చెప్పివేశారు. అయినా ఈ సభలో ఒక సభ్యుడు శ్రీ మీనన్ దర్శ. ప్రసంగంలో మన బలహీనత అంతా వున్నదంటూ ఒక వివర్శ చేశాడు. ఇది ఈయనవే కాదు; విదేశాలలో గూడా కొంతమంది చేశారు, కొన్ని పత్రికలు చేశాయి."

"ఈ దేశంవాళ్లుకానివాళ్లు అట్లా మాట్లాడితే, కొంతవరకు సహించవచ్చు. వాళ్లకు అన్ని విషయాలు తెలియవు. పైగా ఇష్టం అయిష్టం అంటూ గూడా వారికి వుంటుంది. వాటితో వారు కొట్టుకుపోతూ వుంటూ వుంటారు. కాని ఈ పార్లమెంటులో, ఒక సభ్యుడు, అటువంటి మాటలు మాట్లాడ్డం అంటే, అందులు ఒక్కటే అర్థం వుంది. అతనికి అసలు సంగతి ఏమిటో తెలియదని, అంతకంటే ఆ మాటలకు వేరే అర్థం లేదు. అందువేర అయన్ను తిరిగి శ్రీ మీనన్ భద్రతా మంత్రి ప్రసంగాలను చదవమనిందని కోరుతున్నాను. చదివి అందులో అవసరమైన భాగం ఏమిటో చెప్పమంటున్నాను."

శాంతి సహకారమే అదినుంచీ మన లక్ష్యం

ఈ కాశ్మీర్ సమస్య, అదినుంచి శాంతిని కోరి, శాంతియుతంగా వ్యవహరించాలని పెట్టుకొని, మనం దెబ్బతిన్నాము. శాంతి, పరస్పర, సహకారం, ఇవి మన పద్ధతులుగా పెట్టుకొని, మన.ం వ్యవహరించాము. అయితే మన హక్కులు, మన మంచి, ఏమిటో ఎప్పుడూ వదిలిపెట్టలేదు.

ఈ వ్యవహారంలో మనం చూపించిన మంచితనం, మనం ప్రకటించిన సద్భావాలు, నిజంగా చూపించవలసిన దానికన్నా అధికం అయి వుంటాయి అయితే, అతిప్పుచేసినందుకు నేను విచారించడం లేదు. అది మంచిది. ఇందులో కొంత మంచిగూడా మనకు జరిగింది. చివరికి ఈ మన విధానం జయించక తప్పదు. మధ్యలో ఇంకొకరు అనుసరిస్తున్న ఇంకో విధానం జయిస్తున్నట్లు కన్పించవచ్చు. చివరికి మనవాదం జయించి తీరుతుంది.

'మండలికి ఎందుకువెళ్లాం'

ఈ సమస్య అంటూ రాగానే ఎప్పుడూ ఒక్కటే ప్రశ్న వినిపిస్తోంది. అసలు మనవ్వు ఈ సమస్యను భద్రతామండలి దగ్గరకు ఎందుకు తీసుకుపోయావు అని అడుగుతున్నారు. ఎప్పుడూ ఇదే ప్రశ్న వేస్తున్నారు. ఇది జరిగి 10 ఏండ్లయింది. ఈ పది సంవత్సరాలలోను పరిస్థితి ఎంతో మారిపోయింది ఇప్పుడు దీన్ని గూర్చి విచారించుకోవాలి. ఈ పని చెయ్యక, 10

(4 వ పేజీ చూడుము)

కేరళ ముఖ్యమంత్రి

నంబూద్రిపాద్ కావచ్చునని ఊహ

తిరువనంతపురం, మార్చి 20: కేరళలో ఎన్నిక ఫలితాలదృష్ట్యా ఉత్పన్నమైన పరిస్థితిని చర్చించటానికి, కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సంఘం, పాలిట్‌బ్యూరో సభ్యులు రేపు, ఎట్లుండి ఎన్నికలలో సమావేశం జరుపుతున్నారు.

పాలిట్ బ్యూరో సభ్యులు శ్రీయుతులు పి. రామమూర్తి, పుచ్చలపల్లి సుందరయ్య, పంజ్రా రాజేశ్వరరావు, భూపేష్ గుప్తాలతో పాటు, కేరళ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. యమ్. శంకరన్ నంబూద్రిపాద్, భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ యీ సమావేశములో పాల్గొంటారు.

పార్టీ ఏర్పాటుచేసే ప్రభుత్వంలో కమ్యూనిస్టేతరులను చేర్చుకోవటం, యన్. జి. వో. లకు జీతాల సమస్య, భూ సంస్కరణలను తక్షణం అమలుజరపటము, కార్మికుల పరిస్థితిని కాపాడరచటానికి శాసన నిర్మాణం లాంటి అంశాలు వీరు చర్చిస్తారని తెలుస్తున్నది.

ఈకమ్యూనిస్టు ప్రభుత్వానికి నాయకత్వం ఎవరు వహించేదీ మాత్రం ఇంకా నిర్ణయం కాలేదని, అయినప్పటికీ, కేరళలోని ఆర్థిక తదితర పరిస్థితులతో సన్నిహిత పరిజ్ఞానం ఉన్న శ్రీ ఇ. యమ్. యస్. నంబూద్రిపాద్‌ను యీ పదవికి ఎన్నుకోవటం సంభవమనీ యిక్కడ భావిస్తున్నారు.

శాసన సభలోని కమ్యూనిస్టు పార్టీ నాయకుని ఎన్నుకు సందర్భం, కొత్తగా ఎన్నిక అయిన కమ్యూనిస్టు పార్టీ సభ్యులతో సెగిన స్వతంత్రులు ఎన్నికులంలో యీ 26 న సమావేశం అవుతున్నారు.

గవర్నరు ఢిల్లీప్రయాణం

ఇదిలా ఉండగా కేరళ గవర్నర్ శ్రీ జూగ్రుల రామకృష్ణప్పా, భారత ప్రభుత్వంతో సంప్రదించటానికి రేపు ఢిల్లీ బయలుదేరుతున్నారు. వీరు యీ 26 న యిక్కడికి వచ్చిన తరువాత మంత్రివర్గ నిర్మాణం ఒకవారికి వస్తుందనికూడ భావిస్తున్నారు.

రాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులుగూడా యీ వారం సమావేశమై పరిస్థితిని చర్చిస్తారు.

పొన్నాని ద్విసభ్య నియోజకవర్గంలోని రెండు స్థానాల ఫలితాలు యీ 26 కు గాని ప్రకటితం కావు.

గోలుగొండలో రెండూ కాంగ్రెసుకే

ఆంధ్రలో లోకసభ ఫలితాల ప్రకటన పూర్తి

మద్రాసు, మార్చి 20: గోలుగొండ ద్విసభ్య నియోజక వర్గంనుంచి లోక్‌సభకు ఇద్దరూ కాంగ్రెసు అభ్యర్థులే ఎన్నికైనారు.

జనరల్ స్థానానికి శ్రీ మిక్కిలి సూర్యనారాయణమూర్తి, రిజర్వుస్థానానికి శ్రీ కంకిపాటి వీరన్నపడాల్ గెలుపొందారు.

మొత్తం వోటర్ల సంఖ్య 320819. పోలయినవి 515294.

జనరల్: శ్రీ యం. సూర్యనారాయణమూర్తి (కాం) 84780.

శ్రీ కె. గోవిందరావు(కమ్యు)58911. శ్రీ జి. బి. అప్పారావు (స్వ) 55727. శ్రీ యస్. రంగనాయకులు (ప్రజాపార్టీ) 22050.

రిజర్వు:

శ్రీ కె. వీరన్నపడాల్ (కాం)84738. శ్రీ యస్. సీతారామయ్య (కమ్యూ) 51251. శ్రీ డి. కొండలరావు (స్వ) 48344. శ్రీ కె. బావన్నదొర (ప్రజాపార్టీ) 29303. శ్రీ గాం మల్లుదొర(స్వ) 20452, శ్రీ ఘనధూపణం(స్వ)17444.

చెల్లనివి 21224. శ్రీ సూర్యనారాయణమూర్తి 25869, వోట మెజారిటితోను శ్రీ కె. వీరన్నపడాల్ 33487 వోట్ల మెజారిటితోను కమ్యూనిస్టు అభ్యర్థులపై నెగ్గారు.

రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి గెలుపు

జయపూరు, మార్చి 20: రాజస్థాన్ మాజీము ముఖ్యమంత్రి కాంగ్రెసు అభ్యర్థి పండిత్ హీరాలాల్ శాస్త్రి సవాయి మధోపూర్ నియోజకవర్గం నుంచి జనరల్ స్థానానికి ఇంకో కాంగ్రెసు అభ్యర్థి జగన్నాథ్ రిజర్వుస్థానానికి ఎన్నికైనారు.

రాజస్థాన్‌లో ఇవాళ మధ్యాహ్నం వరకు వెల్లడి అయిన 4 స్థానాలు కాంగ్రెసుకే దక్కాయి.

డా॥ ఖాన్‌సాహెబ్ మంత్రివర్గం బర్తరఫ్

పశ్చిమ పాకిస్తాన్‌లో అధ్యక్షపాలన

కరాచీ, మార్చి 21: పశ్చిమ పాకిస్తాన్ శాసనసభలో హఠాత్తుగా కలిగిన తీవ్రపరిణామంవల్ల డాక్టర్ ఖాన్‌సాహెబ్ మంత్రివర్గాన్ని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ మీర్జా బర్తరఫ్ చేసి, రాష్ట్రపతి పాలనాధికారాన్ని స్వీకరించారు.

నిన్న ఉదయం పశ్చిమ పాకిస్తాన్ శాసనసభలో 30 మంది ప్రభుత్వ పక్ష సభ్యులు ప్రతిపక్ష స్థానాలలో కూర్చోవడంతో ఖాన్ సాహెబ్ మంత్రివర్గానికి విషమ పరీక్ష అయింది. శాసన సభను రద్దుచేయమని గవర్నరుకు సిఫార్సు చేయవలసివస్తుందని ఖాన్ సాహెబ్ తెలిపారు. పశ్చిమ పాకిస్తాన్ ఏకీకరణకూడదనీ, తిరిగి యథాప్రకారం 6 రాష్ట్రాలుగా ఈ ఏక రాష్ట్రాన్ని విడగొట్టాలనే విషయంపై ఈవిషమ పరిస్థితి ఏర్పడింది.

శాసనసభ రద్దుకు ఖాన్‌సాహెబ్ సలహా

శాసనసభలో రిపబ్లికన్ పక్షబలం తగ్గిపోయినందువల్ల సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకు వీలులేకుండా ఉన్నదనీ, అందువల్ల శాసనసభను రద్దుచేయమనీ గవర్నరుకు ఖాన్‌సాహెబ్ సలహా ఇచ్చారు. ఈ విషయాన్ని గవర్నరు అధ్యక్షునకు తెలియజేయడంతో, శాసనసభను, మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, రాష్ట్రంలో అధ్యక్షుపాలన ఏర్పాటుచేశారు.

ప్రతిపక్ష నాయకుడు సర్దార్ బహదూర్ ఖాన్ (ముస్లిం లీగ్) మంత్రివర్గంపై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టబోయారు కాని సభాపతి అంగీకరించలేదు. నిన్న రాత్రి వరకూ శాసనసభా సమావేశం జరిగి, మాటలు సాగినవాయి దాపడింది. శాసనసభను రద్దుచేస్తారన్న సూచనైనా లేకుండానే ఈరోజు ఉదయం అధ్యక్షుడు మీర్జా మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, అధికారం తీసికొన్నారు.

నిన్న ఉదయమైతే 30 మంది రిపబ్లికన్ సభ్యులు ప్రతిపక్ష స్థానాలలో కూర్చున్నారేకాని మొన్నటి సమావేశంలో నీటి పారుదలకు సంబంధించిన బడ్జెట్ పద్దుపై జరిగిన నోటింగులో ఖాన్ సాహెబ్‌కు విజయం చేకూరింది. మొత్తం 304 మంది సభ్యులలోనూ 164 మంది ప్రభుత్వానికి అనుకూలంగా వోటుచేశారు.

అవామీ లీగ్‌లో కూడా ముసలం

అధ్యక్షుడు భషానీ రాజీనామా

ఢాక్కా, మార్చి 20: తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్ అధ్యక్షుడ పదవికి మౌలానా భషానీ రాజీనామా ఇచ్చారని రెండు స్థానిక పత్రికలు, ఒక కరాచీ పత్రిక ప్రకటించాయి. ఐతే, ఈ వార్తలను ధృవపరుస్తూ శ్రీ భషానీ నుండి సమాచారం ఏమీ అందలేదు. కాని ఈ వార్తలు నిజమేనని ఆయన సన్నిహితులద్వారా తెలిసింది. తూర్పు పాకిస్తాన్ వాణిజ్యమంత్రిగా ఉన్న అవామీలీగ్ ప్రధాన కార్యదర్శి షేర్ రహమాన్ ఇక్కడికు 86 మైళ్లదూరంలో శ్రీ భషానీ ఉంటున్న కాగ్మరీకి బయలుదేరి వెళ్లారు. శ్రీ భషానీతో ఆయన రాజీనామా విషయాన్ని శ్రీ రహమాన్ చర్చిస్తారు.

జనవరి 9 న కరాచీలో జాతీయ శాసనసభ సమావేశమైనప్పుడు తూర్పు పాకిస్తాన్‌కు పూర్తి ప్రాంతీయ స్వపరిపాలన అధికారం ఉండాలని శ్రీ భషానీ విరాహరదీక్షకు పూనుకుంటారని ఇదివరలో వార్తలు వెలువడ్డాయి.

ప్రధానమంత్రి సురావర్దీ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై మొదటి నుంచీ శ్రీ భషానీ, సురావర్దీలకు తీవ్ర అభిప్రాయ భేదాలున్నాయన్న విషయం పాఠకులకు తెలిసినదే.

లోహియా ఓటమి

కాంగ్రెసు గెలుపు

వారణాసి, మార్చి 20: సోషలిస్టు పార్టీ నాయకుడు డా॥ రామమనోహర్ లోహియా వారణాసి నియోజకవర్గం (వారణాసిజిల్లా యూ. పి.) నుండి లోక్ సభకు పోటీచేసి కాంగ్రెసు అభ్యర్థిచేతిలో ఓడిపోయారు.

ఇక్కడ ముఖాముఖి పోటీజరిగింది. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ టి. ఎన్. సింగ్ గెలుపొందారు.

కేంద్ర ఉపమంత్రి ఎన్నిక

కేంద్రప్రభుత్వ ప్లానింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ క్యామూనందన్ మిశ్రా, లైనగర్ నియోజకవర్గం(బీహారు) నుంచి లోక్ సభకు గెలుపొందారు.

విశ్వవిద్యాలయాలకు ఈ ఏడు తక్కువగ్రాంట్లు

చింతామణి దేశ్‌ముఖ్ సూచన

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

వారణాసి, మార్చి 20: "ఈ 1957-58 బడ్జెటులో విద్యకు కేటాయించే మొత్తం చాలా తక్కువగా ఉంటుందని నా భయం, తత్ఫలితంగా విశ్వవిద్యాలయాలకు గ్రాంట్ల రూపంగా అర్థించే అర్థికసహాయంకూడా తక్కువగా ఉంటుంది" అని విశ్వవిద్యాలయాల గ్రాంట్సు కమిషన్ అధ్యక్షుడు శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ నేడు ఇక్కడ 'ఆంధ్ర పత్రిక' ప్రతినిధితో చెప్పారు.

శ్రీ దేశ్‌ముఖ్ ఇంకా ఇలా చెప్పారు:

విద్యార్థుల సంఖ్య తగ్గాలి

"విశ్వవిద్యాలయాలలో ఉపకారవేతనాలు పొందుతున్న వారిసంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. విద్యాభివృద్ధికి, దేశ పురోగమనానికి విశ్వవిద్యాలయాలలో ప్రవేశించే వారి సంఖ్య తగ్గించవలసి ఉన్నది. పరిశోధనా అయాలలో కలిగిన పరిశ్రాలు తేలపోయి సమస్యలు, విద్యార్థులకు కలిగిన పరిశోధనలు లేకపోయి సమస్యలు విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు ఈ రకంగా గరిష్ట, వారికి సమర్థంలేనివారి తయారుచేయడం పొరపాటు కాదు.

విశ్వవిద్యాలయాలు ఉపాధ్యాయుల కొరకు తీర్చి, వారి పరిశోధనలు అభివృద్ధి పరచవలసి విశ్వవిద్యాలయాలలో ప్రవేశించే విద్యార్థుల సంఖ్య చాలా వరకు తక్కువగున్న మార్పులేదు."

"కాశీ హిందూ విశ్వవిద్యాలయం బడ్జెటు గురించి శ్రీ దేశ్‌ముఖ్ ఇలా చెప్పారు:

"కాశీ హిందూ విశ్వవిద్యాలయం ఈ ఏడాది బడ్జెటులో 36 లక్షల రూపాయల గ్రాంటు అర్థిస్తూ ప్రతిపాదనలు చేయడం అర్థంలేని విషయం. విశ్వవిద్యాలయాలు కాస్త పరిశోధనలు సంబంధం లేకుండా బడ్జెటు తయారు చేయకూడదు. ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక పరిస్థితులకూడా పరిశీలించవలసి అన్న విషయాన్ని విశ్వవిద్యాలయాలు గట్టు ఉంచుకోవలసి ఉన్నది."

ఈజిప్టుకు ఇజ్రేల్ సవాల్

సూయజ్‌లోకి తమ నౌకలు పంపిచూడాలని నిర్ణయం

న్యూయార్క్, మార్చి 20: అంతర్జాతీయ కాలువ అయిన సూయజ్ కాలువను తెరువకపోతే, ఈ కాలువ ద్వారా ఇజ్రేల్ ఒకనౌకను పంపి, దీనిని ఈజిప్టు అడ్డుకొంటుందేమో చూస్తామని ఇజ్రేల్ విదేశాంగమంత్రి శ్రీమతి గోల్డామీర్ తెలిపారు. ఈజిప్టు, ఇజ్రేల్ దేశాలమధ్య యుద్ధపరిస్థితి ఉన్నదనీ, అందువల్ల సూయజ్ కాలువలో వెళ్ళే ఇజ్రేల్ నౌకలకు 1888 ఒప్పందం వర్తించదనీ ఈజిప్టు అభిప్రాయపడినదనీ, ఇజ్రేల్‌పై దురాక్రమణ చేయకుండా ఈజిప్టును భారతదేశం నివారించాలనీ ఆమె అన్నారు.

2 వేలటన్నుల లోకలు సూయజ్‌లో ప్రయాణం

సంబంధ రేవు, మార్చి 20; సూయజ్ కాలువలో రెండువేల టన్నుల బరువుగల ప్రయాణం చేయవచ్చునని ఈజిప్టు ప్రభుత్వ సూయజ్ కాలువ నిర్వహణ సంఘం ప్రకటించింది.

కృష్ణమీనన్ కృషికి సమితివర్గాల హర్షం

న్యూయార్క్, మార్చి 20: ఈజిప్టుకు, పశ్చిమ రాజ్యాలకు అంగీకారయోగ్యంగా సూయజ్ సమస్యను పరిష్కారంచేసే వ్యక్తి శ్రీ మీనన్ అని సమితి వర్గాలలో భావిస్తున్నారు. కైరోకు శ్రీ హామర్ షెల్డ్ వచ్చేముందు శ్రీ జాసర్‌తో శ్రీ మీనన్ మాట్లాడడం వల్ల ఎంతో పత్రికలు కలగగలదని వీరు భావిస్తున్నారు.

ఈజిప్టుపదకం మండలి సూత్రాలకు అనుగుణమే

కైరో, మార్చి 20: కాహిరంకం పూర్తిగా ఈజిప్టుకే చెల్లించాలనీ, కాలువ అభివృద్ధికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తామనీ శ్రీ జాసర్ విల్లడించిన పథకం భద్రతా మండలి గత అక్టోబరులో ఆమోదించిన సూత్రాలకు భిన్నంకాదని పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ కృష్ణ మీనన్ తెలిపారు. సూయజ్ సమస్యా పరిష్కారానికి విధాతంకలిగే ఎలాంటి విషయమూకూడా ఈ పథకంలో లేదని ఆయన స్పష్టం చేశారు. ఇతరులుకూడా గానే భారతదేశంకూడా సూయజ్‌లో రవాణా పునః ప్రారంభం కావాలని కోరుతోందన్నారు. కాలువ నిర్వహణకు, అభివృద్ధికి తగినంత సామ్యం ఉండాలన్నారు.

అనంతరం శ్రీ మీనన్ ఈజిప్టు విదేశాంగ మంత్రి డాక్టర్ ఫౌజీతో మాట్లాడారు.

ఈ రోజు రాత్రి 7 గంటలకు జరగబోవలసిన ఈజిప్టు మంత్రివర్గ సమావేశం మీనన్, జాసర్ సంప్రదింపుల కారణంగా కొంత ఆలస్యమైంది. శ్రీ మీనన్‌తో సంప్రదింపులు పూర్తి అయ్యాక, జరిగిన మంత్రివర్గ సమావేశానికి శ్రీ జాసర్ అధ్యక్షత వహించారు. సూయజ్ కాలువ విషయాన్ని మంత్రివర్గం పరిశీలించింది.

తాత్కాలిక ప్రతిపాదనే అని అమెరికా భావవటి

వాషింగ్టన్, మార్చి 20: సూయజ్ కాలువ నిర్వహణకు ఈజిప్టు సూచించిన పథకం తాత్కాలికం మాత్రమేననీ, సమితిలో సంప్రదించాక ఈ విషయమై తుది నిర్ణయం జరుగుతుందనీ తాము భావిస్తున్నామని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు. గత అక్టోబరులో మండలి సూచించిన అరు సూత్రాలకూ ఈ పథకం విరుద్ధమేనా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం తటస్థం లేదు.

ఐందరు రేవు అభివృద్ధిపని

కేంద్ర జలవిద్యుచ్ఛక్తి శాఖ నిపుణుల తనిఖీ

ఐందరు, మార్చి 19: కాకినాడ పెరుగుతున్న ఎగుమతి దిగుమతి వ్యాపారానికి అంతరాయం కలుగకుండా, ఇక్కడి రేవును అభివృద్ధి పరచటానికి అవకాశాలను పరిశీలించే నిమిత్తం కేంద్ర జలవిద్యుచ్ఛక్తి శాఖ నిపుణులు శ్రీయుతులు డి. వి. జోగేశ్వర్, యం. జి. హిరవంశాని, జి. వి. గోల్ ఇక్కడకు వచ్చారు.

నిపుణులు ముగ్గురూ ఆంధ్రప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. రామకృష్ణతోను, రేవుశాఖ అధికారులతోను కలసి ఉప్పుటేరు మీదుగా ప్రకాశంలోని సముద్రంవరకూ వెళ్ళి రేవు పరిస్థితులను తనిఖీ చేశారు. నిపుణులకు రేవు అభివృద్ధి సంఘం సముద్రానికి వెళ్లేదారిలో ఏర్పడిన ఇసుక అంకనుగూర్చి, ఉప్పుటేరు పరిస్థితులను గూర్చి వివరించారు.

శ్రీ జోగేశ్వర్ మాట్లాడుతూ ఉప్పుటేరులో ఏర్పడిన మట్టి దిబ్బలను ప్రస్తుతం అమర్చమన్న త్రివ్యవస్థ యంత్రం తొలగించగలదనీ, మిగతా విషయాలపై కొంత పరిశోధన జరపవలసి ఉంటుందనీ తెల్పారు.

నిపుణులు ఆంధ్ర పెంటిఫిక్ కంపెనీని, సివిల్ ఇంజనీరింగ్ కళాశాలను కూడా సందర్శించారు.

రైత్వారీ రేట్లకు లంకభూములివ్వరు

మూడేండ్ల సగటు కౌలే ఉంటుందని రెవెన్యూ మంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 21: గోదావరి లంకభూములను మూడేండ్ల సగటు కౌలుపద్ధతిపైగాక రైత్వారీ రేట్లవను సరించి మంజూరుచేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వంవద్ద లేదని రెవిన్యూమంత్రి శ్రీ రంగారెడ్డి నేడు శాసనసభలో శ్రీ జి. నాగేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఈ పద్ధతి కార్మిక సహకార సంఘాలకు నష్టం కలిగించేదిగా వున్నందున కొత్తపద్ధతి అమలులోకి తెస్తారా? అని ప్రశ్నించగా, రెవెన్యూమంత్రి సమాధానమిస్తూ ఇది నష్టకరమైనదిగాదని పంటలు సరిగా లేనప్పుడు రేటు తగ్గించమని ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టవచ్చునని, సక్రమంగా పని చేసేవారికి ఏ నష్టము కలుగదని అన్నారు. లింగం: లంకభూములను మూడేండ్ల సగటు కౌలుపద్ధతికి ఇస్తే నష్టం వస్తే సహకార సంఘాలకు ప్రత్యేకంగా సౌకర్యాలు కలుగజేస్తారా?

రెవిన్యూమంత్రి: లంకభూములు మూడింట రెండువంతులు కౌలుకు ఇస్తున్నారు. ఒకవంతు చేలం చేస్తున్నారు. సరిగా పనిచేసేవారికి నష్టం వుండదు.

శ్రీ విశ్వేశ్వరరావు: సగటు తీసుకుంటే రేటు గిట్టుబాటుగా లేనందున రేటు తగ్గిస్తారా?

జవాబు: సమంజసమైన రేటుకంటే ఎక్కువవుంటే తగ్గిస్తాం. పాటఎక్కువ పాడి నష్టపడితే దాని ఫలితం అనుభవించక తప్పదు. లంకభూముల విషయం యీ మధ్య మంత్రివర్గం ఆలోచించినపుడు ఇప్పుడు అమలులో వున్న పద్ధతినే కొనసాగించాలనుకున్నాం.

శ్రీ కళావెంకట్రావు: గోదావరి క్రింద 21 వేలు, కృష్ణా జిల్లాలో దాదాపు 8 వేలు ఎకరాలు లంకభూములుగా వున్నాయి. ఇప్పుడు అమలులో వున్న పద్ధతి బాగా నేవున్నది. సమయం వచ్చినపుడు విధానం మార్చాల్సి వుంటే ఆలోచిస్తాం.

శ్రీ యం. నాగిరెడ్డి: ముఖ్యమంత్రి వేలంపాట పద్ధతి రద్దుచేస్తామని ఆలోచిస్తామని అన్నారు.

ముఖ్యమంత్రి: సభ్యుడు ఒక సారి నేను రద్దుచేస్తానన్నానని మరో సారి పరిశీలిస్తామన్నామని అంటున్నారు. ఆలోచించడం సాధ్యంగాదు.

దానిపై శ్రీ నాగిరెడ్డి అరగంట చర్చ అడగగా సభాపతి అంగీకరించలేదు.

రెండుభిక్షుక గృహాలు

రాష్ట్రంలో రెండుభిక్షుక గృహాలు ప్రారంభించే విషయం ఆలోచనలో వున్నదనీ రాష్ట్రీయ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ గోపాలరెడ్డి శ్రీ పోతుల గున్నయ్యకు సమాధానంగా చెప్పారు.

శ్రీ గున్నయ్య: మద్రాసు నుంచి మనకు బిచ్చగాళ్లు ఎక్కువగా వస్తున్నారు. ఈ వృత్తిని నిషేధిస్తారా?

జవాబు: అది సాధ్యంగాదు.

భిక్షువులకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకనిదే నిషేధించాలనంటేనే అర్థం లేదు.

శ్రీభద్రన్న: బిచ్చగాళ్లు ఎందరు?

జవాబు. కొన్నివేలో అక్కడ!

శ్రీభద్రన్న: ఎంతమంది భిక్షుగాళ్లకు సౌకర్యాలున్నాయి?

జవాబు: తెలంగాణాలో రెండు నెల్లూరులో ఒకటి భిక్షుక గృహాలు వున్నాయి. మరికొంతు ఆలోచించుతున్నారు.

శ్రీ సిర్లపల్లి సూర్యయ్య: ఉద్యోగుల్ని గలవారు ఆర్థికసహాయంచేస్తే ఆలోచిస్తారా?

జవాబు: నిన్నఆర్థికమంత్రి ప్రసంగాన్ని విన్నారుగదా. కేంద్రంఇచ్చే సహాయం మనఆర్థికస్థితి ఆలోచించి ఏర్పాట్లుచూడాలి.

ఇతర ప్రశ్నలకు సమాధానంగా రాజధానిలో అమర్ పేటలో ఒక భిక్షుక గృహంవున్నదని స్థానికసంస్థలు భిక్షుక గృహాలు ఏర్పాటుచేస్తే ఆర్థికసహాయపడతామని సహాయంచేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందని మంత్రిఅన్నారు.

గ్రామవైద్యులకు హెచ్చుకేంద్రాలు

రాష్ట్రంలో గ్రామవైద్యులకు హెచ్చు కేంద్రాలు ప్రారంభించే విషయం ఆలోచనలో వున్నదని ఆరోగ్య మంత్రి శ్రీ మెహిదీనవాజ

పాత్ర పొముద్రితము

పాత్ర స్తుతుని ముద్రణకై ...పిన మీతోటి కలుగ్రాసిడంపబడును. సుమారు వయస్సు తెలుపవలయును. M.O. ద్వారా రు. 5 పంపవలెను. మీ మహ స్తముద్ర కొటలో చేయబడును. కళేటి సుందరరామిరెడ్డి, యల్లయపాలెం (P.O.) నెల్లూరు జిల్లా.

సెలెక్ట్ (మద్రాసు)
22-3-57 నుండి
"ఇన్ స్పెక్టర్"
అశోకకుమార్, గీతాబాలి, కే. ఎన్. సింగ్, ప్రాణ్
నటించిన చిత్రము.
సంగీతం : హేమన్ త్ కుమార్.
షోలు: మ॥ 3; రా॥ 6-15; రా॥9-30;

పొగాకు
(తెలుగు త్రైమాస పత్రిక)
పొగాకు వ్యవసాయము, పరిశోధనా వ్యాసములపై అమూల్య రచనలతోను, మార్కెటు రిపోర్టులు, లెక్కల వివరములతోను తెలుపబడుచున్నది.
విడి సంచిక 6 అణాలు.
చందా రూ. 1-8-0.
ప్రత్యేక సంటదార్లకు. వర్తకులకు, వినియోగదార్లకు మీ ప్రకటనల నందజేయుటలో అనుకూలమైనది.
ఖరీదైన ఏజన్సీలకు, పుస్తకవిక్రేతలకు, స్టాల్ ఏజంట్లకు ఆకర్షణీయమైన వరతులు. వివరములకు ఈ క్రిందివారికి వ్రాయండి:
కార్యదర్శి,
భారతీయ కేంద్ర పొగాకు సమితి,
59, జాంటుబోడ్డు, మద్రాసు-6.

టెండ్ కోస్టు పుడ్ ప్రొడక్ట్సు లి॥
మద్రాసు
కంపెనీ పాటాదార్ల అసాధారణ సర్వసభ్య సమావేశము, నెం. 310/311, తింగిలిపెట్టివీధి, మద్రాసు-1, నందున్న కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు 1957-ఏప్రిల్ 22 వ తేదీ సోమవారం, మధ్యాహ్నం 3-30 గంటలకు సాధారణమరియు ప్రత్యేక వ్యవహారము చర్చించుటకున్ను సాధారణ మరియు తీర్మానములు ఆమోదింపబడున్ను, సమావేశము కొనబడును.
పై తుర్పు వీరుగా నోటీసులపై కంపెనీ పాటాదార్ల పబ్లిసిటీ నోటీసులు పంపబడినది.
కంపెనీ పాటాదార్ల పుస్తకములు 15-4-1957 తేదీనుండి 22-4-57 తేదీ వరకు కంపెనీ రోజులలోనూ, మూసి యుంచబడును.
సమావేశమునకు హాజరై, పాల్గొనేటందు కున్ను, నిలిచియున్న ప్రతి సభ్యుడున్ను, తమకు మారుగా సమావేశమునకు వచ్చి, పాల్గొనేటందుకై మరి ప్రాక్సీని నియమించుకున్నను. అట్టి ప్రాక్సీ కంపెనీ రిజిస్టర్డు కార్యాలయంలో దాఖలు చేయబడుట.
1957 మార్చి 6 వ తేదీ.
(బోర్డు ఉత్తర్వులతో)
కే. ఎస్. విశ్వనాథన్,
కార్యదర్శి.

అలర్జీ ప్రపంచ మాదిరిగా
అమరకోస్
అలర్జీ గ్లిసరిన్ టాబ్లెట్ ఉన్నవారికి మరియు
జామా
అయిల్ & రబ్బర్
జలుబుకు, దగ్గుకు తలనొప్పులకు
AMARCOSE BRAND
ZAMA
జామా రబ్బర్
జామా
అయిల్ & రబ్బర్
జలుబుకు, దగ్గుకు తలనొప్పులకు
అమరకోస్ బ్రాండ్
ఉపయోగించండి

టెండరు నోటీసు

ROC. No 43/57 18-3-57.

కళగాలి గ్రామ పంచాయితీకిగాను ఊరి మీద పనుల చేయుటకు మరియు వస్తువులు సప్లైచేయుటకు వేలం టెండర్లు 26-3-57 సాయంకాలము 4 గంటలవరకు యీ దిగువ సంతకము చేసినవారికి తీసుకొనబడును. మరియు టెండర్లు అదివో సాయంకాలము 4-30 గంటలకు తెరువబడును. ప్రతి టెండరు దారు టెండరుతో డిపాజిట్టు కట్టిన రసీదు జతపర్చవలెను. డిపాజిట్టు కట్టని టెండర్లు అంగీకరింపబడవు.

వరుస నెం.	పని పేరు.	ఎస్టిమేటు రు.	డిపాజిట్టు రు.
1.	అక్కల చెరువుకు పోవు రోడ్డును రబ్బీషు తీయుట.	1000-0-0	100-0-0
2.	పమ్పుశాలల రోడ్డు రబ్బీషు తీయుట	500-0-0	25-0-0
3.	విజయోత్సవంగాను మట్టిపనులు కొత్తగా నిలుచు	1000-0-0	50-0-0
4.	1956-57 సం॥ వరకు గాను లైటింగు మరియు సైడుమరీ పాడుగాను సప్లై	...	20-0-0
5.	1957-58 సం॥ వరకు గాను రబ్బీషు బండికి దున్నుటకు ఎద్దు మరియు డ్రైవరు సప్లై	...	25-0-0
6.	సిమెంటు తూములు, మరియు వరలు R. C. C. (రకగ్నైజాడు కంపెనీలనుండి మాత్రమే) తూములు:—6' × 1' మరియు 6'-0 × 1'-0" వైజాగాలు. వరలు:—4'-0" వ్యాసములుగలవి.	...	20-0-0
7.	1956-58 సంగీకరు గాను కిరసనాయిల్ సప్లై	...	20-0-0

గమనిక—మరణులు, వివరములు ఆఫీసు పనిచేయు కార్యాలయములో తెలుసుకొనవలెను.

(సం) సీతారామదొరి,
పబ్లిక్ హెల్త్ ఆఫీసరు, కళగాల పంచాయితీ గుంటూరు జిల్లా.

నాగార్జునసాగర్ డామ్ టెండరు నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెటీరియల్స్ డివిజన్, విజయపురి, నార్త్ పోస్టు, నల్గొండజిల్లా, వారిచే క్రింద పనులకు సీలువేసిన టెండర్లు 2-4-57 తేదీన పా॥ 4 గంటల వరకు అంగీకరింపబడును. అదేదినము పాయంత్రం 4-30 గం॥లకు విప్పి పరీక్షింపబడును. టెండరుదారు మెంట్లు 25-3-57 నుండి 30-3-57 వరకు ఆఫీసు పనిలలో ఫారము 1 టి॥ రు. 2-0-6 వంతున చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెటీరియల్స్ డివిజన్ వారినుండి పొందవచ్చును.
పనిపేరు—కృష్ణానదినుండి యిసుక ప్రోసుచేసి, కుడిజిపు గట్టుమీద, వరద నుట్టానికిపైగా కలాపా గ్రామమువద్దకు చేర్చుట.
బయానా సొమ్ము : రు. 2,600/- (రెండువేలా ఆరువందల రూపాయలు మాత్రం).
సూచ : అవసరమైనవారికి, కావలసిన వివరములు తెలుపబడును.

నాగార్జున సాగర్ డామ్ టెండరు నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెటీరియల్స్ డివిజన్, విజయపురి నార్త్ పోస్టు, నల్గొండజిల్లా వారిచే క్రింద వివరించిన పనులకు 12-4-57 తేదీన పాయంత్రం 3 గం॥ల వరకు సీలువేసిన టెండర్లు కాళులు చెరికొనబడి, అదేదినం పా॥ 4 గం॥లకు తెరిచి పరీక్షింపబడును. టెండరు దారు మెంట్లు 30-3-57 తేదీనుండి 11-4-57 వరకు ఆఫీసు పనిచేయు గంటలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెటీరియల్స్ డివిజన్, వారినుండి పొందవలెను.
టెండరు దారు మెంట్లు ఖరీదు 4-1-0.
పనిపేరు : నందికొండగ్రామం సమీపమందు కాం. 1-వ గ్రాండ్ కెనాల్ నుండి గ్రానైట్ రబ్బులు తయారు చేయుట, మరియు ఎడమవైపున గల కాఫర్ డామ్ ప్రాంతమందలి రబ్బుల్ యార్డునందు సప్లయి చేయుట.
బయానా మొత్తము రు॥ 18,600/- (పదహారువేల ఆరువందల రూపాయలు.)
సూచ : కావలసిన యితర వివరములకు వ్రాసి తెలిసికొనవచ్చును.

కమలారెడ్డి గోదాములు, కాకినాడ

కాకినాడ (తూ. గోదావరి జిల్లా) కమర్షియల్ రోడ్డున ఏటిజారు వాడ పోస్టాఫీసు ప్రక్కన ఉన్న కమలారెడ్డి గోదాములు 16-4-57 నుండ అద్దెకు యివ్వబడును. వివరములు కె. ఎ. టి. నే శ్రీ K. కాళ్ళకృష్ణారెడ్డి, ట్రస్టీ, కమలారెడ్డిగారి సత్రం, కూనవరంకోట, తూర్పు గోదావరి, వారివల్ల తెలుసుకోవచ్చును.
కే. కాళ్ళకృష్ణారెడ్డి.

అంధ్ర హైకోర్టు 1956 వ సంవత్సరపు 2983 యస్. పి. సి. యం. పి. నందరు చిత్తిమార్ : మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూరు తాలూకా అల్లూరి నారాయణరావు.
హైకోర్టువారి 1954 వ సం॥ డిసెంబరు నెల 3 వ తేదీ నాడు 1950 వ సం॥ 9 అక్టోబరు నెలలో గల డిక్రీ జడ్జిమెంట్లు మీద సుప్రీంకోర్టుకు అప్పీలు చేసి కొనుటకు వేసుకొనిన రీవ్యూపిటిషన్.
పైపిటిషన్ సదరు డిక్రీమీద సదరు పిటిషనరు చేత కాళులు చేసుకుని తీర్పులు కొట్టివేయబడినవి అని రుజువు కాబడినదనిన్ని అందుకు వాదించుటకు వీరు ఉద్దేశించే రోజున తీర్పు లాగాయితు 30 రోజులలోగా హైకోర్టులో మీరు హాజరగుటకు ప్రాతినిధ్యంగా తెలిసి సదరు విషయమునకు పిటిషనరుకు గాని అతని వకీలుగారికి గాని తెలియచ్చుటకై దీనిని మీకు తెలియజేయడమైనది.
మీరు ఇష్టపడగాని, వకీలుగారి మూలముగా గాని తేక తీ పిటిషనులో చట్టప్రకారం మీకుగాను వ్యవహరించుటకు అధికారమును పొందినట్టి మరి యెవ్వరి మూలముగా గాని హాజరగుటను ప్రాతినిధ్యంగా తెలియచేయనియెడల మీరు తమదే తీ పిటిషను విచారించబడి తీర్మానించబడును.
హైదరాబాదు, వి. వి. సుబ్రహ్మణ్యం,
15-3-1957. పిటిషనరు అడ్వకేటు.

అమెరికానుంచి పొగాకు దిగుమతి

ఆంధ్ర పొగాకును పరిశీలించారట

న్యూఢిల్లీ, మార్చి 19: వచ్చే మూడుసంవత్సరాలలోను అరవై లక్షల పౌనుల పొగాకును దిగుమతిచేసికొనడానికి భారతప్రభుత్వం అమెరికాతో ఒప్పందంచేసికొందనీ, ఈ ఒప్పందం చేసికొనేముందు ఆంధ్రలో ఉత్పత్తి అౌతున్న మేలిరకపు పొగాకు విషయాన్ని పరిశీలించామనీ లోక్ సభలో కమ్యూనిస్టు సభ్యుడు డాక్టర్ చెలికాని రామారావు అడిగిన ప్రశ్నకు భారీపరిశ్రమల మంత్రి శ్రీ యం. యం. పా సమాధానం ఇచ్చారు.
"అమెరికాతో చేసికొన్న వ్యవసాయ వస్తువులదిగుమతి ఒప్పందం ప్రకారం ఇంతమొత్తం భారతదేశానికి పొగాకు దిగుమతి కాలేదు. వచ్చే మూడుసంవత్సరాలలోను అరవై లక్షల పౌనుల పొగాకును దిగుమతిచేసికొనడానికి ఈ ఒప్పందంలో భారతప్రభుత్వం అంగీకరించింది. ఐతే ఈ పొగాకు ధర మాత్రం సంప్రదింపులద్వారా నిర్ణయం అౌతుంది" అని శ్రీ పా చెలిపారు.
అమెరికా పొగాకు దిగుమతివల్ల ఆంధ్రలో మేలిరకపు పొగాకు అమ్ముకోలేకపోతున్నదా అన్న ప్రశ్నకు శ్రీ పా ఇలా జవాబు చెప్పారు." ఈ ఒప్పందంచేసికొనేముందు అన్ని విషయాలను పరిశీలించాము. మేలిరకపు సిగరెట్లను తయారుచేయడంలో భారతదేశ పొగాకుతో మిశ్రితం చేసేందుకు మన దేశంలోని సిగరెట్ ఉత్పత్తిదారులు ప్రతిఏటా కొంత మొత్తం మేలిరకపు పర్చేసి యేడు దిగుమతి చేసికొంటున్నారు. భారతదేశం పాలీసా 750లక్షల పౌనుల పొగాకును ఇతరదేశాలకు ఎగుమతి చేస్తు, ఏడాదికి 25 లక్షల పొగాకును మాత్రం దిగుమతి చేసికొంది."

సుప్రీంకోర్టు తీర్పు వచ్చాక బొగ్గు ధరల నిర్ణయం

బొగ్గుగని కార్మికులకు సంబంధించిన అప్పీలేట్ ట్రిబ్యూనల్ తీర్పుపైగాని యాజమానులు సుప్రీంకోర్టుకు అప్పీలు చేశారనీ, ట్రిబ్యూనల్ నిర్ణయించిన బొగ్గుధరలను అమలు చేయరాదనీ సుప్రీం కోర్టు కాక్కారిక ఉత్తర్వు చేసిందనీ, అందువల్ల సుప్రీంకోర్టు తీర్పు పూర్తిఅయిన తరువాతే బొగ్గు ధరల విషయమై తిరిగి పరిశీలన జరిపి నిర్ణయం తీసికొంటామనీ లోక్ సభలో శ్రీ హీరేన్ ముఖర్జీ ప్రశ్నకు ఉత్పత్తి శాఖ ఉపమంత్రి శ్రీ సతీష్ చంద్ర సమాధానం చెప్పారు.

కాశ్మీరు భారత భూభాగమైతే...

రాష్ట్రపతి ప్రసంగంపై పాకిస్తాన్ విమర్శ

కరాచీ, మార్చి 19: భారతరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కాశ్మీరు 1947 నుంచీ కాశ్మీరు భారతదేశ భూభాగమే అయితే, సమితి ఆధ్వర్యంలో జనమతాన్ని జరపవలసిన పని 1948, 49 లలో భారత ప్రభుత్వం ఎందువల్ల అంగీకరించిందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ సూఫీ ప్రశ్నించారు.
కాశ్మీర్ చేరికను భారతదేశం ఒక్కటే నిర్ణయించలేదని సుమారు ఏడాదిక్రితం భారతదేశపార్లమెంటులో శ్రీ నెహ్రూ ప్రకటించారనీ, ఈఅంతరాత్మీయ తీర్మానాలలో భారత ప్రతినిధి కీలకపాత్ర అవలంభించడం ఆశ్చర్యకరంగా ఉందనీ కూడా శ్రీ సూఫీ అన్నారు.
గత ఎనిమిదేళ్లు మంచి కాశ్మీర్ సమస్య భద్రతామండలి ముందున్నా, కాశ్మీరు భారత భూభాగమని శ్రీ రాజేంద్రప్రసాద్ ఎన్నడూ ఇలాంటి ప్రకటన చేయలేదన్నారు.
కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కారంచేసికోవాలనేఅభిప్రాయంతోనే జనమతాన్నికి భారతదేశం అంగీకరించిందనీ, తక్కిన సంస్థానాల మాదిరిగానే కాశ్మీరుకూడా భారతదేశంలో చేరిందనీ శ్రీ నెహ్రూ ఇది పలలోనే స్పష్టంచేశారు.

జీరింగ్ ఢిల్లీకి శుక్రవారంనాడు రాక

కరాచి, మార్చి 18: భారతవాయుసేనలో పంచప్రదింపులు జరిపేందుకు ఢిల్లీకి సమితి మధ్యవర్తి శ్రీ జారింగ్ శుక్రవారంనాడు ఇక్కడినుండి బయలుదేరుతున్నారని పాకిస్తాన్ అధికారులు తెలిపారు.
ఇంతవరకూ శ్రీ జారింగ్ ప్రతిపాదన తేమీ చేయకపోవడం పాకిస్తాన్ అధికారులకు ఆశ్చర్యంగా ఉంది. శ్రీ నెహ్రూతో సంప్రదించిన అనంతరం ఈయన సమస్యాపరిష్కారానికి కూడవలసిన చేస్తారనుకుంటున్నారు. ఢిల్లీనుండి తిరిగి కరాచీ వస్తారనీ, ఇప్పుడు రాకపోయినా ఢిల్లీనుండి న్యూయార్క్ వెళ్లేముందు కరాచీమీదుగానే వెళ్లవలసి ఉండనీ పాకిస్తాన్ అధికారులు అంటున్నారు.
పాకిస్తాన్ ప్రధానితోను, ఇతర నాయకులతోను తాను శ్రీ జారింగ్ సంప్రదింపులు జరుపుతారని పాకిస్తాన్ ప్రభుత్వం అనుకొంది. కానీ ఆయన ఎవ్వరినీ కలిసికోలేదు. కేవలమాత్రం ఈయన శ్రీ సురావర్దీని, శ్రీ సూఫీని కలిసికొంటారని పాక్ అధికారులు అన్నారు.

రాజీనామా లిచ్చి తిరిగి ఎన్నికలకు సిద్ధమేనని బక్షీ

జమ్ము మార్చి 19: జాతీయ పతాకానికి పోటీలేకుండాలేదిగిన విజయాలంపై ప్రజాభిప్రాయానికి ప్రతిబింబం కాదని ఏ పక్షమైనా భావిస్తే, పోటీలేకుండా ఎన్నికైన వారమంతా రాజీనామా లిచ్చి, తిరిగి ఎన్నికలకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రతిపక్ష ప్రతినిధులకు కాశ్మీర్ ముఖ్యమంత్రి బక్షీగులాం మహమ్మద్ స్పష్టం చేశారు. ఈ పక్షానికి పోటీ లేకుండాలభించిన 40 స్థానాలలోనూ, ప్రత్యర్థుల అభ్యర్థి పత్రాలు చెల్లకపోయి సందువల్ల వచ్చినవి పదిస్థానాలేనని, వీరిలో ముగ్గురికి నిర్ణీత వయస్సు తక్కువని తిరస్కరించినట్లు అన్నారు.

శ్రీనగర్‌లో కుంభవృష్టి

శ్రీ నగర్, మార్చి 19: గత 36 గంటలుగా శ్రీనగర్, ఇతర ప్రాంతాలలో మంచుతో కూడిన కుంభవృష్టి కారణంగా శ్రీ నగర్, జమ్ము, అమృత్ సర్ ఢిల్లీల మధ్య మూడురోజులుగా విమానాలను నడపడం లేదు.

1956-57 అదనపు వ్యయాలు

న్యూఢిల్లీ, మార్చి 19: రు 11 కోట్ల 39 లక్షలు 1956-57లో అదనపు వ్యయాలను ఆమోదించాలంటూ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇవాళ లోక్ సభలో అనుబంధ స్థాయిపట్టీనను ప్రతిపాదించారు.
ఇందులో రు 10 కోట్ల 65 లక్షలు రెవిన్యూ పద్దులోనూ, రు 74 లక్షలు పెట్టుబడిపద్దులోనూ వ్యయం జరిగింది.
రెవిన్యూ పద్దు మొత్తంలో, దేశ రక్షణ సిబ్బంది అవసరాలకు సామగ్రి కొనుబడి, దిగుమతులకు రు 5 కోట్ల 80 లక్షలు, కర్రీ పద్దుబాట్లకు రు 94 లక్షల 48 వేలు అయింది. చేనేత, ఖాదీ పరిశ్రమాభివృద్ధి నిధికి 8 కోట్ల 16 లక్షలు, రూపాయినోట్ల ముద్రణకు రు 19 లక్షలు పింఛనులు వగైరాలకు అదనపు ఖర్చు రు 16 లక్షలు అయింది.
పెట్టుబడి పద్దులో అయిన అదనపు ఖర్చు రు 74 లక్షల్లో, రు 32 లక్షలు హిమాచల ప్రదేశ్, ఢిల్లీలలో నీటిపారుదల విద్యుదుత్పత్తి కార్యక్రమాలకు రు 12 లక్షలు దేశరక్షణశాఖాభివృద్ధిన పరుచుతున్న పథకాలకు పరిశోధనానికి, రు 2 లక్షలు కొత్తగా నెలకొల్పిన ప్రాజెక్టుల నిర్మాణ సంస్థలో పాటాల కొనుబడికి అయింది.
ఈ వివరాలు అదనపు అదనపు ఖర్చు రు 11 కోట్ల 39 లక్షల్లో 2 కోట్ల 14 లక్షలు బాకీ పద్దుల్లో వగైరాల ద్వారా భరిస్తారు.
మొత్తమ్మీద ఈ బడ్జెటులో ఇచ్చిన లెక్కలుబట్టి 1956-57 లో కన్నా, 1957-58 లో మేలుగా తేలినట్టు కన్పిస్తుంది. పరిశీలన పద్దులు రెండూ పోను తుదిఆదాయంలో పెరుగుదల 26 కోట్ల 78 లక్షలుగా వుంది. ఖర్చులు సూడా అట్లాగే పెరిగాయి. 91 కోట్ల 54 లక్షలు పెరిగాయి. పెరిగిన 26 కోట్ల 78 లక్షలకు లెక్క ఈ విధంగా వుంది. పెట్టుబడిఖర్చు పన్నువల్ల 8 కోట్లు; మూల వస్తువులిచ్చిన సుంకాన్ని పెంచడంవల్ల 12 కోట్ల 40 లక్షలు; మిగిలిన మొత్తం పెట్రోలు, పంచదారమీద వేసిన పన్నులవల్ల లభ్యం అవుతున్నది.
జాతీయనిర్మాణం అభివృద్ధి కార్యక్రమాలకు ఈ సంవత్సరంకన్నా, వచ్చే ఏడు అధికంగా ఖర్చు పెడతారు. 1956-57 పరిష్కృత ఆదాయ వ్యయాలలో ఈ పద్దులక్రింద 92 కోట్ల 96 లక్షల ఖర్చు వుండగా, 1957-58 బడ్జెటులో ఇవే పద్దులక్రింద 115 కోట్ల 18 లక్షల ఖర్చును చూపిస్తున్నారు. ఈ పద్దులను సివిల్ పరిపాలనక్రింద పేర్కొంటారు. విద్య, వైద్య సౌకర్యాలు, కార్మిక పరిశోధనలు, మొదలైన పద్దులక్రింద ఖర్చును పెంచడంవల్ల ఇది ఇట్లా పెరిగింది. సమాజికోన్నత కార్యక్రమాల పద్దులో 18 కోట్ల 15 లక్షలు, గిరిజనులు నివసించేతావులు, నివసించేతావుల అభివృద్ధి పద్దుక్రింద 11 కోట్ల 38 లక్షల రూపాయలు ఖర్చును పెంచారు.
1957-58 లో పెట్టుబడి ఖర్చులకు గాను 454 కోట్ల 77 లక్షలు కేటాయించారు. అయితే ఇందులో అమెరికా ఇస్తున్న సహాయం 80 కోట్లను చేర్చలేదు. దీన్ని ప్రత్యేక అభివృద్ధి నిధికి జమ చేశారు. ఈ సంవత్సరంలో ఈ ఖర్చులనిమిత్తం వేసిన మొత్తంకన్నా ఇది 141కోట్ల 9లక్షలు అధికంగావుంది. రూర్ కేలా, భిలాయ్, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలకు కేటాయిస్తున్న మొత్తాలవల్ల ఇది ఇట్లు అయింది. 1956-57 లో ఈ కర్మాగారాలకు గాను 35 కోట్లేకేటాయించారు. 1957-58లో 1956కోట్ల 86లక్షలు కేటాయిస్తున్నారు.
ప్రభుత్వ వ్యాపార వ్యవహారాల ఖర్చు గూడా 1956-57లో కన్నా 1957-58లో 198కోట్లు పెరుగుతోంది. విదేశాలనుంచి ప్రభుత్వం ధాన్యపు నిల్వలకు ధాన్యాలను తెప్పించడానికి గాను దీన్ని వినియోగిస్తారు:
రైల్వేలలో పెట్టుబడి ఖర్చులకు 1956-57లో 103కోట్ల 81లక్షలే కేటాయించారు. 1957-58లో 124కోట్ల 17 లక్షలు కేటాయిస్తున్నారు.
ఇతర పద్దులలో ఖర్చులు 198కోట్ల వరకు తగ్గించారు. రాష్ట్రాలకు అప్పులు, అడ్వాన్సులు, ఇవ్వడానికి 322 కోట్ల 50 లక్షలు 1957-58 బడ్జెటులో చేర్చారు.
ప్రభుత్వం పన్నులను, గ్రాంటులను రాష్ట్రాలమధ్య ఎట్లా పంచాలో సూచించేందుకు సంఘం (ఫైనాన్సు కమిషన్) తన అవసరం నివేదికలో సూచించింది. ఈ సూచనలను కేంద్రం ఆమోదించింది. ఈ సందర్భంలో కేంద్రం రాష్ట్రాలమధ్య కాబడిపన్నులో కొంత మొత్తాన్ని పంచిపెట్టబడుతున్నది, ఈ పత్రం తెలియజేస్తోంది. దీన్ని పైసంఘం సూచనలనుబట్టి పంచుతారు. ఈ మొత్తం 1956-57 లో కన్నా 2 కోట్ల పైచిలుకు అధికంగా వుంది. 1956-57లో 58 కోట్ల 75 లక్షలు పంచారు. 1957-58 లో 62 కోటి 14 లక్షలు పంచుతారు.
రెవిన్యూ ఏ మాదిరి (1957-58) మొత్తం ఖర్చులు 668 కోట్ల 9 లక్షలు. ఇందులో రక్షణ వ్యయం 252 కోట్ల 71 లక్షలు; సివిల్ పద్దులక్రింద ఖర్చులు 410 కోట్ల 38 లక్షలు. ఈ సంవత్సరం అంటే 1956-57 లో పరిష్కృతంగా అయిన లెక్కల ప్రకారం మొత్తం ఖర్చు 566 కోట్ల 55 లక్షలు; ఇందులో సివిల్ పద్దులక్రింద 350 కోట్ల 60 లక్షలు; రక్షణవ్యయం 202 కోట్ల 95 లక్షలు.
ఇక దేశం ఆర్థికస్థితిని ప్రభుత్వం ఈ పత్రంలో ఇట్లా వివరించింది: గడిచిన మూడు ఏళ్లుగానూ దేశంలో పెట్టుబళ్ళు పెరుగుతూనే వున్నాయి. రాజస్వస్థితి, ఆర్థికస్థితి తగినంత స్థిరంగా వున్నాయి. అయితే మొదటి ప్రణాళిక మూర్తి అయ్యేప్పటికే, దేశం ఆర్థికక్రాంతి ఆయాసం పొందింది. రెండో ప్రణాళిక ప్రారంభం నాటికి ధరలు పెరిగాయి. 1956లో టోకుధరలు ఆ క్రితం సంవత్సరం కన్నా 18% పెరిగాయి. మనం పేరవున్న విదేశీద్రవ్యపు మొత్తాలు తగ్గాయి. రిజర్వుబ్యాంకు జమకువున్న ఈ విదేశీద్రవ్యాల మొత్తం 580 కోట్లకు తగ్గింది. అంటే 205 కోట్లు, నికుటికంటే అదనం ఖర్చు పెట్టాము. ఈఖర్చు అంతా దేశం అభివృద్ధి కోసం అయిన పనులకే అయినా, ఆర్థికస్థితి ఇందువల్ల కొంత ఇరుకున పడక తప్పలేదు. ఈ పరిస్థితిని బాగుచెయ్యడానికి ప్రభుత్వం చెయ్యతలచిన పనులన్నీ చేస్తున్నది. విదేశాలనుంచి సహాయాన్ని పంపాయించడానికి ప్రయత్నాలు చేస్తున్నది. ఈ సంవత్సరం పంటలు గూడా బాగా పండాయి గనుక ఈ పరిస్థితి కొంతవరకుపడే అవకాశం వుంది. ఏమైనా, దేశం అభివృద్ధి కార్యక్రమాల వేగంలో ద్రవ్యోల్బణం తలఎత్తేటట్లు మాత్రం చూసుకోరాదు. ఆ ద్రవ్యోల్బణం లక్షణాలను ఎక్కడికి అక్కడ దండించాలి. అందుకు ఉత్పత్తిని అధికం చెయ్యడమే, డబ్బునుకు అధికంగా పాడుపు చేసుకోవడము, తప్ప వేరే మార్గాలు లేవు. అట్లాగే విదేశీద్రవ్యం అర్జనను గూడా అధికం చేసుకుంటూ, వున్నదాన్ని పొదుపుగా వాడుకుంటూ గూడా వుండాలి.

తగ్గనివస్త్రం పన్నుకు ఆశాభంగం

1956 లో టోకు ధరల్లో 13% పెరుగుదల

బొంబాయి, మార్చి 19: ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వ ఆదాయవ్యయాల పద్దులన్నీ తాత్కాలికమే అయినందువల్ల వ్యాపారవర్గాలలో అంతే ఆసక్తి ఏమీ తేకపోయింది కాని, వస్త్ర పారిశ్రామికులు ఆశపడినట్లు వస్త్రాలపై ఎక్సైజుపన్నులు తగ్గకపోవడం మాత్రం కొంత ఆశాభంగానికి కారణమయింది. ఈ ఆశాభంగంవల్ల ఇవాళ బాటాలబజారులో కొందరు విస్మృతితో అమ్మేశారు. దాంతో కొన్ని చోటుల మంచి మంచి వ్యాపారసంస్థల కూటాలుకూడా ఏడేసి మిది పాయింట్లు ధరలు పడిపోయాయి.
దేశ ఆర్థికపరిస్థితికిమాత్రం వ్యాపార వర్గాలవారు కొంత ఆందోళన చెందుతున్నారు.
ధరలు బాగా పెరిగాయి. మన విదేశీ ద్రవ్యపు అర్జన తూడా బాగా పడిపోయింది.
1956 లో టోకు ధరల సూచీ పట్టికలు గమనిస్తే 13% పెరిగినట్లు కనపడుతుంది. 1956 మార్చి 1 మొదలు డిసెంబరు ఆఖరువరకు మాన్యుఫాక్చరింగుకు పద్దులో విదేశీ ద్రవ్యాల నిలవల్లో రూ 23కోట్లు తరిగిపోయింది. (1955 లో ఇదే పరిమాణాలలో మన విదేశీద్రవ్యాల నిలవలు రు 5 కోట్ల మేరకు పెరిగాయి.)
ప్రభుత్వశాఖలు సిబ్బంది వగైరాలపై ఖర్చు రు 58 కోట్ల 86 లక్షలు, దేశ రక్షణ రు 42 కోట్ల 76 లక్షలు పెరిగి పోవడం పారిశ్రామిక వర్గాలవారు గమనించారు.
కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలూ కలిసిచేస్తున్న ఖర్చులు ఏటేటా పెరిగిపోతున్నాయి. ఈ ప్రభుత్వాలు 1953-54 లో రు 1019 కోట్లు ఖర్చు పెడితే 1954-55 లో రు 1284 కోట్లు, 1955-56 లో రు 1480 కోట్లు ఖర్చు పెట్టాయి. 1956-57 లో సవరణ చేసిన పద్దుల ప్రకారం తుఖర్చు మొత్తం రు 1894 కోట్లకు పెరిగింది.

విదేశాలకు పంచదార ఎగుమతి

న్యూ ఢిల్లీ, మార్చి 20 : ఇతర దేశాలకు చేసిన పంచదార ఎగుమతులవల్ల భారతదేశానికి 17 లక్షల 40 వేల రూపాయల లాభం వస్తుందని అందరూ చేశారనీ, సింహళం, బర్మా, బ్రిటన్, మలయా, పర్షియన్ తీర రేవులనుండి పంచదార ఎగుమతిని సరించిన వివరాలు కోరారనీ లోక్ సభలో శ్రీ విశ్వనాథ్ రాయ్ ప్రశ్నకు ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అతుల్ ప్రసాద్ కైకా తెలిపారు.

సూచిస్తూ కాలుష్యసంఘం (ఫైనాన్సు కమిషన్) తన అవసర నివేదికలో సూచించింది. ఈ సూచనలను కేంద్రం ఆమోదించింది. ఈ సందర్భంలో కేంద్రం రాష్ట్రాలమధ్య కాబడిపన్నులో కొంత మొత్తాన్ని పంచిపెట్టబడుతున్నది, ఈ పత్రం తెలియజేస్తోంది. దీన్ని పైసంఘం సూచనలనుబట్టి పంచుతారు. ఈ మొత్తం 1956-57 లో కన్నా 2 కోట్ల పైచిలుకు అధికంగా వుంది. 1956-57లో 58 కోట్ల 75 లక్షలు పంచారు. 1957-58 లో 62 కోటి 14 లక్షలు పంచుతారు.
రెవ్వే ఏ మాదిరి (1957-58) మొత్తం ఖర్చులు 668 కోట్ల 9 లక్షలు. ఇందులో రక్షణ వ్యయం 252 కోట్ల 71 లక్షలు; సివిల్ పద్దులక్రింద ఖర్చులు 410 కోట్ల 38 లక్షలు. ఈ సంవత్సరం అంటే 1956-57 లో పరిష్కృతంగా అయిన లెక్కల ప్రకారం మొత్తం ఖర్చు 566 కోట్ల 55 లక్షలు; ఇందులో సివిల్ పద్దులక్రింద 350 కోట్ల 60 లక్షలు; రక్షణవ్యయం 202 కోట్ల 95 లక్షలు.
ఇక దేశం ఆర్థికస్థితిని ప్రభుత్వం ఈ పత్రంలో ఇట్లా వివరించింది: గడిచిన మూడు ఏళ్లుగానూ దేశంలో పెట్టుబళ్ళు పెరుగుతూనే వున్నాయి. రాజస్వస్థితి, ఆర్థికస్థితి తగినంత స్థిరంగా వున్నాయి. అయితే మొదటి ప్రణాళిక మూర్తి అయ్యేప్పటికే, దేశం ఆర్థికక్రాంతి ఆయాసం పొందింది. రెండో ప్రణాళిక ప్రారంభం నాటికి ధరలు పెరిగాయి. 1956లో టోకుధరలు ఆ క్రితం సంవత్సరం కన్నా 18% పెరిగాయి. మనం పేరవున్న విదేశీద్రవ్యపు మొత్తాలు తగ్గాయి. రిజర్వుబ్యాంకు జమకువున్న ఈ విదేశీద్రవ్యాల మొత్తం 580 కోట్లకు తగ్గింది. అంటే 205 కోట్లు, నికుటికంటే అదనం ఖర్చు పెట్టాము. ఈఖర్చు అంతా దేశం అభివృద్ధి కోసం అయిన పనులకే అయినా, ఆర్థికస్థితి ఇందువల్ల కొంత ఇరుకున పడక తప్పలేదు. ఈ పరిస్థితిని బాగుచెయ్యడానికి ప్రభుత్వం చెయ్యతలచిన పనులన్నీ చేస్తున్నది. విదేశాలనుంచి సహాయాన్ని పంపాయించడానికి ప్రయత్నాలు చేస్తున్నది. ఈ సంవత్సరం పంటలు గూడా బాగా పండాయి గనుక ఈ పరిస్థితి కొంతవరకుపడే అవకాశం వుంది. ఏమైనా, దేశం అభివృద్ధి కార్యక్రమాల వేగంలో ద్రవ్యోల్బణం తలఎత్తేటట్లు మాత్రం చూసుకోరాదు. ఆ ద్రవ్యోల్బణం లక్షణాలను ఎక్కడికి అక్కడ దండించాలి. అందుకు ఉత్పత్తిని అధికం చెయ్యడమే, డబ్బునుకు అధికంగా పాడుపు చేసుకోవడము, తప్ప వేరే మార్గాలు లేవు. అట్లాగే విదేశీద్రవ్యం అర్జనను గూడా అధికం చేసుకుంటూ, వున్నదాన్ని పొదుపుగా

పరిస్థితులను బట్టి జీతాలు పెంచాలి

ఆంధ్రబ్యాంకు ఉద్యోగుల వినతి

కాకినాడ, మార్చి 17 : ఈనాటి పరిస్థితులను తిరిగినట్లుగా తమ తతి భత్యాలను తదితర సదుపాయాలను అభివృద్ధి పరచాలని ఆంధ్రబ్యాంకు ఉద్యోగులు ఇక్కడ అత్యావసర సమావేశం జరిపి బ్యాంకు నిర్వహణాధికారులకు విజ్ఞప్తిచేశారు.

నిర్వహణాధికారులు ఉద్యోగుల కోరికలలోని న్యాయాన్ని గుర్తించి తగువర్యలు తీసుకునే నిమిత్తం సమావేశం ఒక నెల రోజులు గడువుకోరారు.

బ్యాంకు అభివృద్ధికోసం పాటుపడే ఉద్యోగుల జీతభత్యాలను పెంచటానికి నిర్వహణాధికారుల జాప్యాన్ని నిరసిస్తూ పలువురు సభ్యులు ప్రసంగించారు. (స్వ. వి.)

బలరామకృష్ణయ్య ఆచ్చమాంబలకు సన్మానం

నుడ్లవల్లేరు, మార్చి 18 : లోక్ సభకు విజయవాడ, గుడివాడ, నియోజకవర్గాల నుంచి గెలుపొందిన శ్రీమతి కొమర్రాజు అచ్చమాంబ, శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యల గౌరవార్థం గ్రామస్థులు సభచేశారు. ఊరేగింపు జరిపారు. తిరుగుప జరిగిన సన్మానానికి వారు కృతజ్ఞత వెల్లడించారు.

పొన్నూరులో శ్రీ రంగాకు స్వాగతం

తెనాలినుంచి ఎన్నికైన శ్రీ యన్. జి. రంగాకు పొన్నూరు గ్రామస్థులు ఆదివారం 16 న సన్మానించారు. ఊరేగింపు తరువాత జరిగినసభలో స్వాగత కృతం సమర్పించారు. శ్రీ రంగా పాటు కృతజ్ఞతలు అభివందనములు తెలిపారు.

తణుకులో

పశ్చాత్తరంనుంచి కె. ఎల్. పి. పి. కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఉద్దరాజు రామం లోకసభ 17 రాత్రి గాంధీ నగర్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తూ తమకు వోటివ్వని వారిపట్ల తమకెట్టి విరోధభావం లేదని చెప్పారు. తాము అందరికీ ప్రతినిధిగా వ్యవహరిస్తామన్నారు. సభకు శ్రీ వి. వి. జోస్ కర్మ అధ్యక్షత వహించారు.

విజయవాడ

శ్రీమతి అచ్చమాంబ గౌరవార్థం శ్రీ కామాక్షి సుబ్బర్లు రజతవస్తు నిర్మాణ సంఘం ఆదివారం 16 న సభ చేశారు. శ్రీ తోడ వరపు రాఘవాచార్యులు అధ్యక్షత వహించారు.

శ్రీమతి అచ్చమాంబ మహోపకారమిస్తూ సంఘ సభ్యుల పాఠకబాధకాలు తమకు వివరిస్తే చేతనైన కృషిచేస్తానని కటోర పరిశ్రమలకు కేంద్ర ప్రోత్సాహం లభించేటట్లు, లభింపచేయడానికి ప్రయత్నిస్తానని హామీనిచ్చారు.

శ్రీ శంకరశాస్త్రి రావు కూర్చుడిన తరువాత శ్రీ శంభీవ సన్నేశ్వరరావు వందనసమర్పించారు.

ముంగండ పాఠశాలకు నూతన భవనం

ముంగండ, మార్చి 17 : సమాజవికాస ప్రణాళిక క్రింద గ్రామస్థుల సహకారంతో నిర్మించిన పాఠశాల నూతన భవనానికి, 5 ఫర్లాంగుల బోడవు రోడ్డుకి నిన్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ జి. సింహాద్రి ప్రారంభోత్సవం జరిపారు.

సభకు శ్రీ పల్లా సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు. యువజన సమితి అధ్యక్షుడు శ్రీ ఉయ్యూరి సూర్యనారాయణరాజు ప్రసంగించారు. శ్రీ సింహాద్రి తమ ప్రసంగంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు చేయవలసిన సహాయాన్ని వివరించారు. గ్రామపాయక శిక్షణ కేంద్ర డైరెక్టరు శ్రీ సర్దార్ ఖాన్ గ్రామ వాయకుల విధులను గూర్చి ముచ్చటించారు.

విజయవాడ పొగాకు పనివారి సంఘం

విజయవాడ, మార్చి 18: "జాతీయ పొగాకు కంపెనీ" పనివారు ఇటీవల శ్రీ కె. వెంకటరామరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

మూతన సంస్థకు దినువ కార్యవర్గం ఎన్నికైంది. శ్రీయుతులు వి. కృష్ణమూర్తి (అధ్యక్షుడు), డి. కోటయ్య (ఉపాధ్యక్షుడు), జి. అప్పయ్య (కార్యదర్శి), కాగిరత్నం (సహాయ కార్యదర్శి), మరో 18 మంది సభ్యులు.

ఫ్యాక్టరీ చట్టం ప్రకారం యజమానులు పనిచేయవలసిన కొలాన్ని పరిమితం చేయాలని సమావేశం కోరింది.

గుడ్లవల్లేరు పశువులసంత

గుడ్లవల్లేరు, మార్చి 18: ఆంధ్రప్రదేశ్ స్థానికసంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. రాఘవరెడ్డి ఈ నెల 18వ తేదీన శ్రీ నెహ్రూ పశువులసంతను పండర్శించారు.

అనంతవెంట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎ. వి. సుబ్బారావు శ్రీయుతులు వి. రంగయ్య, వి. శేషాద్రి రావు ప్రభృతులుచెల్లి గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. శ్రీ రాఘవరెడ్డి పశువుల చికిత్సాకేంద్రాన్ని, పందులబోట్లాన్ని, కోళ్ళ కేంద్రాన్ని, పశువులకేంద్రాన్ని పరిశీలించారు. పశుగణాభివృద్ధికి శ్రీ నెహ్రూ పశువులసంత చేస్తున్న సేవను ప్రశంసించారు.

కోస్తాప్రాంతాలలో కొత్త ఫ్యాక్టరీలు

ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వాలని విజ్ఞప్తి

భువ్వంపెట్టు, మార్చి 18 : ఎగుమతులకు వుపయోగపడే వస్తువులను తయారుచేసే ఫ్యాక్టరీలను కోస్తా ప్రాంతాలలో స్థాపించి రక్షణ ఆర్థికాభివృద్ధికి దోహదంచేయాలని ప్రభుత్వానికి శ్రీ కె. వి. పోమయాజులు నిన్న పట్టణ వర్తకసంఘం వార్షికోత్సవాని కధ్యక్షత తపహిస్తూ విజ్ఞప్తిచేశారు.

శ్రీ కొమ్మకంటి సత్యనారాయణరావు ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ గల్లా కేశవరావు కార్యదర్శి నివేదిక సమర్పించారు.

శ్రీ సుగ్గల అక్షయలింగం సంస్థ ప్రాగతమిస్తూ ద్వితీయ ప్రణాళిక అమలుకు వర్తకులంతా సహకరించాలని కోరారు. పట్టణంలో కళాశాల స్థిరంగా వుండాలంటే విరివిగా విరాళాలిచ్చి అదనంగా గదులుకట్టించి నిర్మించాలని సూచించారు. పట్టణాభివృద్ధికి పథకాలు రచించి ఇతర ప్రాంతాలు కలపాలని పాలకులకు పలుగొట్టి పరిహారం చెల్లించే పద్ధతి విరమించాలని ప్రభుత్వాన్ని కోరారు. పొగాకు, నున్నం, యీ ప్రాంతంలో విరివిగా లభించడం వలన ఎరువులు, సిమెంటు ఫ్యాక్టరీలు పెంచాల్సిన సూచించారు. సభ్యుల వర్తకవివాద పరిష్కారాలకు ఒక సమితిని ఏర్పాటుచేయాలని కోరారు.

శ్రీ కె. వి. పోమయాజులు మాట్లాడుతూ అర్థికరంగంలో, సామ్యవాద సిద్ధాంతాలు ప్రవేశపెట్టాలన్న కార్మికులతో జాగ్రత్తగా ప్రభుత్వ పెత్తనం పెరిగిపోతోందని, నేటి ఎన్నికలవల్ల ప్యాక్టరీలు తమజలం అనేక చోట్ల తీసివేస్తాయన్న సంగతి గుర్తించి, వివిధవర్గాలమధ్య సామరస్యాన్ని పెంపొందించి శ్రేయోదాయకమైన మార్పుకు అర్థికరంగంలో తీసుకురావిస్తుకంటా జాగ్రత్తతీసుకోవాలని కోరారు. దేశంలో పరిశ్రమల అభివృద్ధికి మన ప్రభుత్వ విదేశవిధానం ఎంతవరకు దోహదమిస్తుందో చెప్పవలసిన అన్నారు. క్రొత్త ఫ్యాక్టరీలు స్థాపించే చోటకు రవాణాసౌకర్యాలు సరిగాతుండవలసిన ప్రణాళికలోని పనులు ఎన్ని నెరవేరగలవో సమన్వయం కలగడంలేదని చెప్పారు. ద్వితీయ ప్రణాళికలో మన రాష్ట్రానికి కేటాయించిన రు. 190 కోట్లు చాలా తక్కువ అన్నారు. చిన్న కేసులు బాగా అభివృద్ధి చేయాలని, కోస్తా ప్రాంతాలలో ఎగుమతి సరకులకు సంబంధించిన ఫ్యాక్టరీలు నెలకొల్పాలని సూచించారు.

తణుకు బహుళార్థ సాధక పాఠశాల

తణుకు, మార్చి 19: స్థానిక బహుళార్థ సాధక పాఠశాల వారికోత్సవం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎస్. సత్యనారాయణ అధ్యక్షతన మార్చి 17 వ తేదీన జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కర్రి పుల్లయ్యశాయుడు అతిథులకు స్వాగతం ఇచ్చారు.

శ్రీ మధుసూదనతులు సత్యనారాయణ శాస్త్రి సంస్కృతభాషా అనశ్యకతను గురించి ప్రసంగిస్తూ, తాను రచించిన 'ఆంధ్ర పురాణం' కావ్యంలోనికొన్ని ఘట్టాలు చదివారు. తల్లి తండ్రుల సంఘం తరుపున శ్రీయుతులు నేతిరి రామచంద్రరావు, తెన్నేటి కోదండరామయ్య ప్రసంగిస్తూ విద్యార్థులకు తగు సలహాలు ఇచ్చారు. క్రిందటివిద్యాదాదు స్కూల్ ఫైనల్ పరీక్షలో మొదటివారుగా ఉత్తీర్ణులు అయినవిద్యార్థిని డా॥ తణుకు భాస్కరరావు సువర్ణ పతకం బహూకరించారు. పూర్వవిద్యార్థి డా॥ లోతేటి కనకరాజు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులు 'డాక్టర్ల వృత్తి ధర్మం' నాటిక ప్రదర్శించారు. (స్వ. వి.)

జమాబంది వాయిదా వేయమని గ్రామోద్యోగుల విజ్ఞప్తి

ఒంగోలు, మార్చి 18 : ఒంగోలు తాలూకా గ్రామోద్యోగుల సంఘ కార్య నిర్వాహకవర్గం నిన్న ఇక్కడ శ్రీ సుంకర సుబ్బారెడ్డి అధ్యక్షతన అత్యావసర సమావేశం జరిపి, కిస్తు వసూలు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు సందిగ్ధంగా ఉన్న కారణంచేత జమాబంది వాయిదా వేయమని ఒంగోలు సబకలెక్టరును అభ్యర్థిస్తూ తీర్మానించారు. జమీందారీ గ్రామాలలో సెటిల్‌మెంటు విషయంలో అనుసరించిన లోపభూయిష్ట పద్ధతిని, కార్యక్రమాన్ని పరిశీలించే నిమిత్తం ఈనెల 31 వ తేదీని తాలూకా గ్రామోద్యోగుల సమావేశం జరపడానికి కూడా నిర్ణయించడమైనది. కార్యదర్శి శ్రీ కొత్తపల్లి సత్యనారాయణ వందనసమర్పణచేశారు. (స్వ.వి.)

కీ॥శే॥ కుమారస్వామిరాజా, శ్యామసుందన సహాయ్ రంగా జోహార్లు

నిడుబ్రోలు, మార్చి 17: సహకారోద్యమానికి అమూల్యమైన సేవ చేసిన శ్రీయుతులు కుమారస్వామి రాజా, శ్యామసుందన సహాయ్ మరణానంతరం సంతాపం వెల్లడిస్తూ భారత సహకార సంఘాల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. జి. రంగా ఒక ప్రకటన చేశారు.

గత 30 సంవత్సరాలుగా సహకారోద్యమంలో పై ఇరువురు నిర్వహించిన పాత్రలను [illegible] వివరించారు.

స్థానంవారికి సన్మానం

మద్రాసు, మార్చి 20: ఆంధ్రనాటక కళాలక్ష్మి గత ముప్పయి అయిదేళ్లు నుంచీ కుక్కుటాసు పలికిన మహానటులలో శ్రీ స్థానం నరసింహారావుగారు ఒకరనడంలో అతిశయోక్తి ఏమీ లేదు. స్త్రీ పాత్రల్ని పోషించటంలో ఆయన అద్వితీయ ప్రతిభ జగద్విదితం.

నాటక కళకు జారు సల్పిన చరితార్థమయిన కృషిని ప్రశంసిస్తూ - భారత ప్రభుత్వం వారికి 'పద్మశ్రీ' బిరుదును ప్రసాదించడమే గాక వారికి సంగీత నాటక అకాడమీలో సముచిత స్థానాన్నిచ్చి గౌరవించింది.

ఆ మహానటులకు చెన్నపురిలో వచ్చే ఉగాదిరోజు (1-4-57) మద్రాసు ఆంధ్రులపక్షాన సముచితరీతిని సన్మానించడానికి ఒక సంఘం ఏర్పాటయింది. మద్రాసులోని ఆంధ్ర ప్రముఖుల ఆ సంఘంలో సహకరించి - సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాము.

కళాభిమానులు తమ మనోదరలను కొన్ని విరాళాలను సన్మానసంఘ కోశాధ్యక్షులయిన శ్రీ కె. వి. జగన్మోహనంగారి పేర కె.ఎ, కెంకటనారాయణ రోడ్డు, మద్రాసు-17 కు అందజేయ ప్రార్థన.

స్థానం సన్మాన సంఘం తరఫున వి. ఎస్. రెడ్డి-అధ్యక్షుడు, డాక్టరు కె. వి. స్వామి-ఉపాధ్యక్షుడు. ఎం. లింగమూర్తి, ఇంటూరి వెంకటేశ్వరరావు- కార్యదర్శులు.

కొత్తగూడెంలో ఆరోగ్య వారోత్సవాలు

కొత్తగూడెం, మార్చి18: పట్టణంలో ఏర్పాటైన ఆరోగ్య వారోత్సవాలను, వస్తు ప్రదర్శనను నిన్న సింగరేణి కార్మిక గనుల జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. నర్సుండకర్ ప్రారంభోత్సవం జరిపారు.

సభకు కార్మిక సంక్షేమ శాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ మహమూద్ హుసేన్, డాక్టరు టి. పి. రామతంబాని ప్రభృతులు హాజరయ్యారు.

ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకుని నాటకాలు, కథలు చిత్రాలు ప్రదర్శిస్తారు. పట్టణంలో గృహాలను శుభ్రంగా ఉంచే గృహస్థులకు బహుమానాలను పంచిపెడతారు. యువతీయువకుల అందరం దాపోటీ, ఆరోగ్య శిక్షణ ప్రదర్శనం కూడా నిర్వహిస్తారు.

వస్తు ప్రదర్శనలో బాలబాలికల సంక్షేమం ప్రథమ చికిత్స, కృషిపశుసంపద, పశు వైద్యం, అడవులు, జాతీయ పొదుపు పథకం, సహకార ఉద్యమం మొదలైన విషయములను తెల్పే వస్తువులను ప్రదర్శించారు.

ఈ ఆరోగ్య వారోత్సవాలకు జిల్లా గనుల కార్మిక సంక్షేమ నిధినుంచి రు 2800 విరాళంగా ఇచ్చారు. డాక్టరు వి. కుప్పుస్వామి (ఉత్సవ నిర్వహణ సంఘ కార్యదర్శి) ఆహూతులకు స్వాగతం చెప్పి ప్రదర్శనలోని వివిధ విషయాలను వివరించారు. (స్వ. వి.)

హిందీ ప్రచారక విద్యాలయాలు

విజయవాడ, మార్చి 19: దక్షిణ భారతహిందీ ప్రచారసభవారి హిందీ ప్రచార విద్యాలయాలు తిరిగి మే 6 వ తేదీని ప్రారంభం అవుతవని హిందీ ప్రచారసంఘ కార్యాలయం ప్రకటించింది. శిక్షణకాలం ఒక సంవత్సరం. 'విశారద' పరీక్షలో అత్తీర్ణులు అయిన వారుమాత్రమే ఈ విద్యాలయాలలో ప్రవేశార్హులు. హిందీ యోగ్యతలో స్కూల్ ఫైనల్ పరీక్షలో ఉత్తీర్ణులు అయినవారికి ప్రభుత్వం ఉపకారవేతనం ఇచ్చే అవకాశం ఉన్నది. విద్యార్థుల సంఖ్యబట్టి మద్రాసు, హైదరాబాదు, తిరుచినాపల్లి, విజయవాడ, తెంగుళూరు నగరాలలో ఈవిద్యాలయాలు ప్రారంభించడం జరుగుతుంది.

దరఖాస్తు ఫారములకు, వివరములకు విజయవాడ, శిక్షణమంత్రి, దక్షిణ భారతహిందీ ప్రచార సభ, త్యాగరాయనగర్, మద్రాసు—17 కి వ్రాయవచ్చు. దరఖాస్తు ఫారములు ఏప్రిల్ 1 వ తేదీలోగా శిక్షణమంత్రికి చేరేటట్లు పంపవలసి ఉన్నది.

ఉపాధ్యాయులకు స్వల్పకాలిక శిక్షణ

తిరుపతి, మార్చి 19 : స్థానాలు పెంచిన ఉన్నతపాఠశాలలో తరగతులు బోధించడానికి తగు సామర్థ్యం సంపాదించేందుకు వీలుగా ఉన్నతి పాఠశాలల ఉపాధ్యాయులకు స్వల్పకాలిక శిక్షణ తరగతులు మొదటిసారిగా ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయాలలో విద్యాశాఖ డైరెక్టరు అధ్యక్షతన నిర్వహిస్తారు.

ఏప్రిల్ నుంచి 3 నెలల పాటు ఈ తరగతులు జరుగుతాయి. తిరుపతిలో నిర్వహిస్తారు. జాతీయతలో ఇంగ్లీషు, తెలుగు, ప్రకృతిశాస్త్రం, సాంఘిక శాస్త్రం, తిరుపతిలో గణితం, భౌతిక శాస్త్రాలు, బోధిస్తారు. (స్వ. వి.)

కల్లుగీతకు ఆరుగురి అరెస్టు

చెరుకుపల్లి, మార్చి 19 : పోలీసుసబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. సూర్యనారాయణరావు పోలీసు సిబ్బందితో తూడిదాడ శివారు పడమటు పొలంలోని దాడిలరిగి కల్లుగీస్తున్న నేరంమీద ఆరుగురిని అరెస్టు చేశారు.

రెవిన్యూ తయారు చేయడానికి నీరా తీసుకోవడానికి అనుమతి పొందిన వారు అక్రమంగా కల్లు గీస్తూన్నారనే నేరంమీద, కల్లు తయారులో వారిని [illegible]

దుర్గాడలో 800 ఇళ్లు దగ్ధం

దుర్గాడ, మార్చి 17: నిన్న మధ్యాహ్నం దుర్గాడ గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించింది. పేదల ఇళ్ళు దాదాపు 800 తగులబడి పోయినవి. 40,000 రూ. నష్టం సంభవించి ఉంటుందని ఇక్కడివారు అంచనా వేస్తున్నారు.

ఈవిషయం ప్రభుత్వానికి తెలియపరచి అగ్నిబాధితుల సహాయానికి సత్వరమే చర్యలు జరపవలసి కోరడమైనది.

కోరుకొండలో వ్యవసాయ పశుప్రదర్శన

రాజమండ్రి, మార్చి 19: కోరుకొండ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 13, 14 తేదీలలో సమాజికోపకేంద్ర బాధికారులు వ్యవసాయ పశుప్రదర్శనను ఏర్పాటు చేశారు. జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ సుందరపేడి సత్యనారాయణ గోపూజతో ప్రదర్శనను ప్రారంభించారు.

ప్రదర్శనలో అన్నిరకాల వ్యవసాయ పనిముట్లు, తోటలలో పండిన పండ్లు, కాయకూరలు, ఆవులు, ఎడ్లు, అశ్వములు, గేదెలు మొదలయినవాటిని ప్రదర్శించారు. పశువైద్య శాఖోద్యోగి శ్రీ డి. సుబ్బారావు, సమాజికోపశాఖోద్యోగి శ్రీ వి. హనుమంతరావు రైతులకు ప్రదర్శనకు సంబంధించిన వివిధ విషయాలను వివరించారు.

ప్రదర్శనకు తూడవచ్చిన పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు పంచిపెట్టారు. ఉత్తమజాతి పశువులయజమానులకు కూడా బహుమతులిచ్చారు.

శ్రీయుతులు వి. సత్యనారాయణమూర్తి, వి. రాధాకృష్ణమూర్తి అధ్యక్షకార్యదర్శులుగా ఉండి ప్రదర్శనను నిర్వహించారు. శ్రీ కేవ్వు పిల్లీ వందనసమర్పణం చేశారు. స్వ. వి.

రాజమండ్రి నీటి సరఫరా బాగుకావాలి

రాజమండ్రి,మార్చి 16 : బాపనాయిపేట, అన్నపూర్ణమ్మపేట మొదలైన ప్రాంతాలకుకూడా సమృద్ధిగా మంచి నీరు సరఫరాచేసేందుకుగాను మరో చెఱువును నిర్మించాలని కోరుతూ పట్టణ యువజనసంఘం నిన్న శ్రీ కె. రామారావు అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది.

నయాపైసల మూరకొన్ని మూర్చి తెల్పే ప్రకటనను ప్రతి వీధిలోను ఏర్పాటుచెయ్యాలనీ, చౌకధరయాలలు నెలకొల్పి బియ్యం సరఫరా చెయ్యాలనీ, అల్కాట్‌తోట, కుమ్మరివీధి మొదలైన వరదిమంపుపేటలలో మంపు నివారణ పథకాలను అమలు జరపాలనీ సమావేశం కోరింది.

రైలుబండిలోనుంచి దూకి ఖైదీ పలాయనం

ఒంగోలు, మార్చి 18: అలీపూరు జైలులో కారాగారవాస శిక్ష అనుభవిస్తూ, వేరొక అభియోగం సందర్భంలో బాపట్లలో న్యాయస్థానంలో హాజరుకావడానికి పోలీసు కాపలాతో వస్తున్న ఒక నేరస్థుడు బత్తుల సుబ్బారావు రైలుబండిలోనుంచి దుమికి పారిపోయాడు. అతడు ప్రయాణంచేస్తున్న రైలుబండి కంభం స్టేషన్ దాటగానే అతడు అదనుచూచుకొని పారిపోయినట్లు తెలుస్తున్నది. కావలా వున్న పోలీసులు ఈవిషయం ఒంగోలు పోలీసుస్టేషన్‌కు నివేదించారు. పారిపోయిన ఖైదీ ఒంగోలు తాలూకాకు చెందినవాడని తెలుస్తున్నది. స్వ. వి.

అముదాల వలసలో రెడ్‌క్రాస్ శిక్షణ

శ్రీకాకుళం, మార్చి 18 : జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యాన అముదాలవలసలో ఈ నెల 14 వ తేదీ నుంచీ 40 మంది ప్రాథమికోపాధ్యాయులకు జూనియర్ రెడ్‌క్రాస్ కౌన్సిల్లర్ శిక్షణ గరిపే నిమిత్తం ఒక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

తొలిరోజు సభకు శ్రీ వి. భానుమూర్తి (ఆర్. జి. ఒ) అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె.సరసింహరాజు, ఎం. తిరుమలరావు, కె. నారాయణరావు ప్రభృతులు రెడ్ క్రాస్ సంస్థనుగూర్చి ప్రసంగించారు.

బోర్డు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. వి. ఎస్. నారాయణమూర్తి శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

రెండుముఖాలు, 8 కాళ్లు కలిగిన మేకపిల్ల

పామర్రు, మార్చి 18 : ఇక్కడికి సమీపంగా ఉన్న ఉరుటూరు గ్రామంలో శ్రీ మర్రెడ్డి అప్పిరెడ్డిగారి మేకకు రెండు పిల్లలు కలిగినవి. ఒక పిల్లకు రెండు ముఖాలు, ఎనిమిది కాళ్లు ఉన్నవి. పొడుగ్గాంగా ఉన్న మొదటి పిల్ల జతిలినది. అసాధారణంగా ఉన్న రెండవపిల్లను కనకోక తల్లిమేక బాధపడుతూ ఉండగా యజమాని దానిని ఇక్కడి పశువుల ఆస్పత్రికి తీసుకొని వచ్చారు. పశువుల వైద్యుడు శస్త్రచికిత్సచేసి ఆ వింతమేకపిల్లను బయటకి తీశారు. దానికి రొమ్ముపైభాగం నుంచి కలిసి ఉన్నా, ముఖాలు వేరు. ఆ వింత మేకపిల్ల, తల్లిమేకకూడా క్షేమంగా ఉన్నవి.

యన్. జి. ఓల పేతనాలు

ధరలను అనుసరించి ఇవ్వాలని అభ్యర్థన

హైదరాబాదు, మార్చి 19: జీవన మూల్యానికి అనుగుణంగా కరవు భత్యాన్ని జాన్ గజెటెడ్ ఉద్యోగులకు ఎల్లాంటి నేడాలు చూపకుండా ఇవ్వాలని ఆంధ్ర సచివాలయం, ఆంధ్రప్రదేశ్, జాన్‌గజెటెడ్ ఉద్యోగుల సంఘాలు, జాన్ గజెటెడ్ ఉద్యోగుల కేంద్ర సంఘం తమ పూర్వ తీర్మానాన్ని పునరుద్ఘాటించాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి పట్టుకు రాయకారం బెల్లి విన్నవించారు.

ఆంధ్ర రాష్ట్ర సహకార మహాసభ

రాజమండ్రి, మార్చి 18 : ఆంధ్ర రాష్ట్ర సహకార మహాసభ విజయనగరంలో మే 4, 5 తేదీలలో జరుగుతుందని, రిజర్వ్‌బ్యాంకు డెప్యూటీ గవర్నరు శ్రీ జి. రామకృష్ణయ్య అధ్యక్షతన పరిషత్తారని, ఆంధ్రరాష్ట్ర సహకార సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎస్. మరుబారెడ్డి ఈ రోజున ప్రకటించారు. విజయనగరం సహకార కేంద్ర బాంకు అధ్యక్షులు శ్రీ పూసపాటి లక్ష్మీనరసింహరాజు అధ్యక్షులుగా ఏర్పడిన అభ్యర్థనసంఘం మహాసభకు పలికిన ఏర్పాట్లు చేస్తున్నది. మహాసభ సందర్భంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనూ సహకారోద్యమం స్థానం గురించిన చర్చలు జరుగుతవి.

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో సహకార సంస్థలకు సంబంధించిన పట్టాలలో ఉన్న వ్యత్యాసాలను నిర్మూలించి ఈ ఉభయ ప్రాంతాలలోను ఒకే చట్టం అమలుపరచ కలసిన ఆవశ్యకత గురించి ముఖ్యంగా మహాసభలో చర్చలు జరుగుతవి.

మహాసభతో పాటుగా గ్రామ పరిశ్రమల ప్రదర్శనం కూడా ఏర్పాటు చేయడం అవుతుంది. వివరాలకు విజయనగరం సహకార కేంద్ర బాంకు కార్యాలయచ్చునని కార్యదర్శి తెలియపరచుతున్నారు.

శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవాలు

పత్తేనపల్లి మార్చి 19: ఇక్కడికి మూడుమైళ్ళ దూరంలో ఉన్న కొమెరపూడి గ్రామంలో శ్రీ సీతారామస్వామి ద్వాదశ వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 6 నుంచి 12 వ తేదీవరకు జరుగుతవి. కొమెరపూడి శ్రీ సీతారామ సంగీత నృత్య సంఘం వారు ఈ సందర్భంలో హరికథా కాలక్షేపాలు, ఉపన్యాసాలు, నాటకాలు మున్నగునవి ఏర్పాటు చేస్తున్నారు.

కోటప్పకొండ దేవాలయం

నరసారావుపేట, మార్చి 20: ఈ ఏడాది మహాశివరాత్రి ఉత్సవ సందర్భంలో కోటప్ప కొండ దేవస్థానం వారికి హుండీలు, కానుకలు, బంగారు నగలు, నెయ్యి మూలంగా మొత్తం 29,000 రూపాయలు ఆదాయం అభించినట్లు దేవస్థానం మానేజరు శ్రీ సత్యనారాయణరావు తెలియపరచుచున్నారు. (స్వ. వి.)

భీమవరం మార్కెట్ల వేలంమీద ఎక్కువరాబడి

భీమవరం, మార్చి 18 : పురపాలక కమిషనరు శ్రీ టి. సత్యనారాయణ, బస్సుస్టాండు, బండ్లస్టాండు, రోజువారీ మార్కెట్లు, ఆది, బుధ, వారాల సంతే మార్కెట్లు కపాయిశాల వేలం వేయగా నిరుటికంటె యీ ఏడాది రు 3 వేలు అదనంగా అభించింది. ఈ ఏడు వచ్చిన మొత్తం రు 40 వేలు. ఈ వేలం పాటను పురపాలక సంఘం ఆమోదించింది.

ఈ నెల 28 వ ఏర్పాటు చేసే పథకప్రదర్శనకు రు 200 మంజూరుచేశారు. ఉప్పుగుంట చెరువుకు తుట్లు మూళ్ళ తీగె వేయాలని విజ్ఞప్తి చేయించారు. (స్వ వి.)

రాష్ట్ర ఆయుర్వేద మహామండలి కార్యవర్గం

విజయవాడ, మార్చి 19: ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యనిర్వాహకవర్గం మార్చి 14 తేదీని హైదరాబాదు లింగంపల్లిలోని మండలి కార్యాలయంలో సమావేశం కానున్నది. సభ్యులు అందరు సమావేశానికి రావాలని ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ విజ్ఞప్తి చెస్తున్నారు.

10 సారాబట్టీలు పోలీసుల స్వాధీనం

అశ్వారావుపేట, మార్చి 18. స్థానిక పోలీసు అధికారి శ్రీ కె. కృష్ణారావు, పోలీసు సిబ్బందితో ఈ పరిసరాలలో ఉన్న అత్తిమూరు, ఉండి, ఆగ్రహారములలోని దాడిజరిపి పదిసారా బట్టీలు వగైరా పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ఈ సందర్భంలో కొందరిని అరెస్టుచేసిన తరువాత వారిని జామీను మీద విడుదలచేశారు.

బాలిక అపహరణాలను దొంగిలించుచూచిన వ్యక్తి

రాజమండ్రి, మార్చి 19: నిన్న ఆర్యాపురం మెయిన్ రోడ్డులో శ్రీ డి. తులసి కుమార్తె (4 సం॥) చెవులకున్న బంగారు కమ్మలను దొంగిలించాడనే ఉద్దేశ్యంతో ఆ బాలిక తుత్తుకు ఎత్తుకుపోవాలని ప్రయత్నించిన బూడిద అప్పారావు అనే యువకుణ్ణి పోలీసులు నిర్బంధించారు.

మూడవపుటలో చూడండి.

ఆంధ్ర వివరణ ఇంకా రాలేదు

నాగార్జున సాగరం కుడి కాలవ

న్యూఢిల్లీ, మార్చి 20 : నాగార్జున సాగరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండా కనుపూరు, కావలికాలవల పథకాల పనిని విడతీయడంలో గల హేతుకారణాలను తెలియ చేయవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం కోరింది. ఆంధ్రప్రభుత్వం పద్దు నుంచి ఇంకా సమాధానమేమీ రాలేదని శ్రీ వెలుజాల రాఘవుంద్రారెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్రప్రభుత్వ నీటి పారుదల పనుల్యాలు, విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ కైలుఖ్ లాల్ మాథీ లోకసభలో చేరు చెప్పారు. అంతకు ముందు ఉపమంత్రి ఇట్లా వివరించారు:

"నాగార్జునసాగరం ప్రాజెక్టు మొదటి దశలో మిగిలిన 1556 కరణాలు మాత్రమే పూర్తిఅవుతుంది కనుక ఆదశలోనే కావలి, కనుపూరు కాలవలకు నీరు సమకూర్చడం సాధ్యం కాదు."

శ్రీరామచంద్రారెడ్డి అడిగిన మరొక ప్రశ్నకు సమాధానంగా ఉపమంత్రి ఇట్లా చెప్పారు: "ఆంధ్రప్రదేశ్‌లోని పోమలి ప్రాజెక్టు సమాధానం సవరించినందువల్ల ఆ ప్రాజెక్టు ఖర్చు రు 1656 లక్షల నుంచి రు 8558లక్షలకు తగ్గింది."

పాఠశాల భవనానికి శంకుస్థాపన

టి. కొత్తపల్లి, మార్చి 17: తుమ్మిడి వరం జాతీయ విస్తరణ కేంద్రంలోని టి. కొత్తపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనానికి ఆంధ్ర ప్రదేశ్ డెప్యూటీ డెవలప్‌మెంటు కమిషనరు శ్రీ జి. సింహాద్రి నిన్న శంకుస్థాపన చేశారు. జిల్లా ప్రణాళిక శాఖాధికారి ఇతర అధికారులు, అనధికార ప్రముఖులు తుళంతుస్థాపనోత్సవానికి హాజరైనారు. శ్రీ చింతలపాటి బుచ్చి కృష్ణంరాజు డెప్యూటి కమిషనరు గౌరవార్థం విందు చేశారు.

ఆలూరు అభివృద్ధి సంఘ సమావేశం

ఆలూరు, మార్చి 17 : ప్రాంతీయ అభివృద్ధి సంఘ సమావేశం జూరగడ్డిన్నెలలో నేడు శ్రీ డి. కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది.

ఎకరానికి 1800 పౌనుల చొప్పిడుంటు పండించిన శ్రీ యన్. సీతారామరె

నంతుల పంచాంగం

[illegible] మార్చి 22 శుక్రవారం [illegible] 28.34 నూం 18.56 పర్యంతం [illegible] 26.26 వ పర్యంతం శాలి.శకం.

[illegible] మార్చి 23 శనివారం [illegible] 28.34 నూం 18.56 పర్యంతం [illegible] 26.26 వ పర్యంతం శాలి.శకం.

ఆంధ్రపత్రిక

[illegible]

శ్రీ [illegible] సం॥ ఫాల్గున బ॥ పంచమి

శుక్రవారం

ఆంధ్రప్రభుత్వపు ఖర్చుల తీరు

ఆంధ్రప్రదేశ్ ఆర్థికస్థితి అంత తృప్తికరంగా లేదు. జరుగుతున్న సంవత్సరానికి ఏడున్నర కోట్ల రూపాయిల లోటు వుంటుందని. వచ్చే సంవత్సరం ఈ లోటు అరుకోట్ల రూపాయిలకు తగ్గుతుందని ఆర్థికమంత్రి అంటున్నా. అంటే 1958 వ సంవత్సరం మార్చి మాసాంతానికి రాష్ట్ర ప్రభుత్వఖర్చు ఆదాయం కంటే దాదాపు పద్నాలుగు కోట్ల రూపాయ లుంటుంది. ఎన్ని కొత్త పన్నులను విధించినా, ప్రస్తుతం వసూలవుతున్న పన్నులను ఎంత పెంచినా ఈ లోటు తీరే అవకాశం లేదు. అయినా 1957-58 ఆర్థిక సంవత్సరంలో రానున్న లోటులో కొంత తగ్గించడానికి కొత్త పన్నులను విధించవలసి వుంటుందని ఆర్థికమంత్రి శ్రీ వెంకట్రావు గారు ప్రసంగాన్ని, గవర్నరు ప్రసంగాన్ని పరిశీలించితే రాష్ట్ర అభివృద్ధి చాలావరకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగల ఆర్థిక సహాయంపై ఆధారపడి వుంటుందని స్పష్టమౌతున్నది. కాని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన గ్రాంట్లను ఆంధ్రప్రభుత్వం పూర్తిగా వినియోగించుకున్న సందర్భాలు చాలా తక్కువ. ప్రాజెక్టుల పని ఎలా జరుగుతూ వున్నదీ తరచు పరిశీలించి, కార్యనిర్వహణలో అవసరమైన మార్పులను సూచించే నిమిత్తం ఒక ప్రత్యేకసంఘాన్ని ఏర్పాటు చేయడం చాలా అవసరంగా కన్పిస్తున్నది. ఇదేవిధంగా ప్రభుత్వ ఖర్చులను ఎంతవరకు తగ్గించడానికి అవకాశం వుంటుందో పరిశీలించి ప్రభుత్వానికి పొదుపు పద్ధతులను సూచించేందుకు ఒక ప్రవీణుల సంఘాన్ని నియమించడం అవసరం.

ఉద్యోగుల వేతనాలు పెంచడంలో ప్రభుత్వ నిర్ణయాలు ఏమీ తృప్తికరంగా లేవు. కరవు భత్యంక్రింద మరో ఆరు రూపాయలు ఇవ్వడంవల్ల ప్రభుత్వానికి అరవై డెబ్బయి లక్షల రూపాయిలు అదనంగా ఖర్చు కావచ్చును. కాని ఉద్యోగులకు ఈ ఆరు రూపాయిలవల్లా కలిగే ప్రయోజనం శూన్యం అనే చెప్పవచ్చును. ప్రభుత్వం క్రింది తరగతి ఉద్యోగుల వేతనాలను పెంచడంగురించి తిరిగి విచారించవలసిన అవసరం వున్నది. ప్రభుత్వ వ్యవహారాలు సవ్యంగా, సంతృప్తికరంగా జరగాలంటే ప్రభుత్వ సిబ్బంది ఆర్థికస్థితిని బాగుచేయక తప్పదు. ఆర్థికమంత్రి ఈ విషయాన్ని పునరాలోచిస్తారని విశ్వసిస్తున్నాము.

ప్రాజెక్టు ప్రాంతాలకు యంత్రాలు

హైదరాబాదు, మార్చి 19: రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు ప్రాంతములో ఏ యంత్రము కావలిసి వచ్చినా కొత్త యంత్రాలు కొన్పించుకోవానికి కొత్త భాగాలు చేయించవలసినదిగాని కేంద్ర జల విద్యుచ్ఛక్తిశాఖ స్కీలింగ్ ఇంజనీరుకు తెలియచేయాలని మీరాదు మాసాల క్రితం ఒక సర్క్యులరు జారీ అయినది. దాన్ని అనుసరించి ఇటీవలే దేవిందర్ సింగ్ అనే ఇంజనీరు ఒక ఉత్తరము కేంద్రమంచి రాష్ట్రాలకు వచ్చినది. రాష్ట్రాలకు తోడ్పడే ఉద్దేశ్యముతో యీ ఉత్తరము చేసిన పని మంచదనికి అంది తోడపడుట చేయవచ్చునని రాష్ట్ర ఉద్యోగులు అభిప్రాయపడుచున్నారు.

రాష్ట్రములకు తెలంగాణా అభివృద్ధి విషయమై ప్రత్యేక ఒప్పందం జరిగివుండకపోయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యం, కార్యక్రమాలకు ప్రథమ స్థానం ఇవ్వక తప్పదు. ద్వితీయ ప్రణాళిక అమలు పూర్తిఅయ్యేసరికి ఈ ప్రాంతం వెనుకటిఆంధ్ర రాష్ట్రప్రాంతంతో సమానస్థితికి రావలసి వుంటుంది. ఆంధ్రప్రదేశ్ మొదటి బడ్జెట్‌లో కేటాయింపుల పద్ధతి చూస్తే ప్రభుత్వం తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు స్పష్టమౌతుంది. తెలంగాణా ప్రాంతంలో రహదార్ల అభివృద్ధికి, గ్రామాలకు విద్యుచ్ఛక్తి, వైద్య, విద్యా సదుపాయాలను కల్పించే కార్యక్రమాలకు ఎక్కువ డబ్బును కేటాయించడం అవసరం. రామగుండం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు 1957-58 సంవత్సరంలో ఒక కోటి రూపాయిలను ఖర్చు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయినప్పుడు తెలంగాణా విద్యుచ్ఛక్తి అవసరాలు కొంతవరకు తీరవచ్చును.

ఆర్థికమంత్రి శ్రీ వెంకట్రావు గారి ప్రసంగాన్ని, గవర్నరు ప్రసంగాన్ని పరిశీలించితే రాష్ట్ర అభివృద్ధి చాలావరకు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగల ఆర్థిక సహాయంపై ఆధారపడి వుంటుందని స్పష్టమౌతున్నది. కాని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన గ్రాంట్లను ఆంధ్రప్రభుత్వం పూర్తిగా వినియోగించుకున్న సందర్భాలు చాలా తక్కువ. ప్రాజెక్టుల పని ఎలా జరుగుతూ వున్నదీ తరచు పరిశీలించి, కార్యనిర్వహణలో అవసరమైన మార్పులను సూచించే నిమిత్తం ఒక ప్రత్యేకసంఘాన్ని ఏర్పాటు చేయడం చాలా అవసరంగా కన్పిస్తున్నది. ఇదేవిధంగా ప్రభుత్వ ఖర్చులను ఎంతవరకు తగ్గించడానికి అవకాశం వుంటుందో పరిశీలించి ప్రభుత్వానికి పొదుపు పద్ధతులను సూచించేందుకు ఒక ప్రవీణుల సంఘాన్ని నియమించడం అవసరం.

ఉద్యోగుల వేతనాలు పెంచడంలో ప్రభుత్వ నిర్ణయాలు ఏమీ తృప్తికరంగా లేవు. కరవు భత్యంక్రింద మరో ఆరు రూపాయలు ఇవ్వడంవల్ల ప్రభుత్వానికి అరవై డెబ్బయి లక్షల రూపాయిలు అదనంగా ఖర్చు కావచ్చును. కాని ఉద్యోగులకు ఈ ఆరు రూపాయిలవల్లా కలిగే ప్రయోజనం శూన్యం అనే చెప్పవచ్చును. ప్రభుత్వం క్రింది తరగతి ఉద్యోగుల వేతనాలను పెంచడంగురించి తిరిగి విచారించవలసిన అవసరం వున్నది. ప్రభుత్వ వ్యవహారాలు సవ్యంగా, సంతృప్తికరంగా జరగాలంటే ప్రభుత్వ సిబ్బంది ఆర్థికస్థితిని బాగుచేయక తప్పదు. ఆర్థికమంత్రి ఈ విషయాన్ని పునరాలోచిస్తారని విశ్వసిస్తున్నాము.

లోకసభలో కాంగ్రెసుకు పూర్తి బలాధిక్యత

కేంద్రవ్యవసాయమంత్రి డా॥ దేశ్‌ముఖ్ విజయం

మద్రాసు, మార్చి 20: 500 మంది సభ్యులుగల లోకసభలో కాంగ్రెస్ యిప్పటివరకు 266 స్థానాలను గెలుచుకొని సంపూర్ణ బలాధిక్యతను సాధించింది.

కేంద్ర, వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ బొంబాయి రాష్ట్రంలో అమరావతి నియోజకవర్గం నుంచి 1,59,874 వోట్ల ఆధిక్యంతో అయిదుగురు ప్రత్యర్థులను ఓడించి లోకసభకు గెలుపొందాడు. ప్రత్యర్థు అందరికీ ధరావతులు గల్లంతు అయినాయి.

కేంద్ర సమాచారశాఖా మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ ఉత్తర ప్రదేశ్ నుంచి లోకసభకు ఎన్నిక అయినట్లు యిరాక అధికారరీత్యా ప్రకటించాడు

మద్రాసులో కాంగ్రెసుకు 2 స్థానాలు

నెల్లూరు ద్విసభ్య నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ యస్. ఆర్. మునిస్వామి (జనరల్), శ్రీ యమ్ముత్తు కృష్ణన్ (రిజ)లోక్ సభకు వెళ్లారు.

బీహారు

బీహార్‌లో శివన్ ని యోజకవర్గం నుంచి శ్రీ రూపన్ సింహ్ (కాం), 'వాలారీబాగ్'లో శ్రీమతి లలితా జ్యులక్ష్మి (జనతాపార్టీ); పూర్ణియాలో శ్రీ ఫణిగోపాల్ సేనగుప్తా ((కాం) ఏలూరు మండి శ్రీ గజేంద్రప్రసాద్ సిన్హా (కాం); భాగారియా లో శ్రీ అయోధ్యాల్ మండల్ (కాం), కేసరియాలో శ్రీ ద్వారకానాథ్ దివారీ (కాం), లోక్ సభకు ఎన్నిక అయినారు.

పశ్చిమ బెంగాలు

పశ్చిమ బెంగాల్‌లో హూచీ తీహార్ ద్విసభ్య నియోజకవర్గం నుంచి శ్రీ సంతోష్ కుమార్ బెనర్జీ (కాం-జనరల్); శ్రీ ఉపేంద్రనాథ్ బర్మన్ (కాం-రిజ), పశ్చిమ దినాజ్‌పూర్ ద్విసభ్య నియోజకవర్గంలో శ్రీ చపల కాంత భట్టాచార్య (కాం-జన), శ్రీ పె బ్బా మజుందార్ (కాం-రిజ), ఘటాల్‌లో శ్రీనికుంజ విహారీ మైయీ (కాం) గెలుపొందారు.

బొంబాయిలో దేశ్‌ముఖ్ గెలుపు

పర్భణి నియోజకవర్గంలో శ్రీ బాగో రావ్ కేరోజీ (కాం), గెల్చారు.

కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ అమరావతి నియోజకవర్గంలో అయిదుగురు అభ్యర్థులపై విజయం సాధించారు.

మొత్తంవోట్లు	4,17,773
పోలైనవోట్లు	2,36,922
డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ (కాం)	1,19,874
శ్రీ యస్. హెచ్. మహాజన్ (హిందూమహాసభ)	26,924
శ్రీ ఏ. పి. ఝుంజే (పి. యస్. పి)	21491
శ్రీ కె. ఇ అర్జాన్ (జన సంఘం)	19936
శ్రీ యస్. టి. పోదార్ (రాష్ట్ర కార్మిక సమితి)	16,341
శ్రీ యస్. టి. పోదార్ (రాష్ట్ర కార్మిక పక్షం)	10,996
చెల్లనివోట్లు	148

చివరి అయిదుగురు అభ్యర్థులకు ధరావతులు గల్లంతు అయినాయి.

అహమ్మద్ నగరంలో సంయుక్త మహారాష్ట్ర సమితి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఆర్. కె. ఖండిల్‌కర్, కోల్హాపూర్ ద్విసభ్య నియోజకవర్గంలో శ్రీ యస్. మహాగాంకర్ (కార్మికపక్షం—జన), శ్రీ యస్. కే దిఘె (నిమ్నజాతి సమాఖ్య-రిజ), లోక్ సభకు వెళ్లారు.

డాంగే గెలుపు ఖాయం

బొంబాయి (కేంద్ర) నియోజకవర్గంనుంచి కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ యస్ ఎ. డాంగేకు కాంగ్రెసు అభ్యర్థికంటె యిప్పటివరకు 4వ పైచిలుకువోట్లు అధికంగా వచ్చాయి. ఈ ఫలితం రేపు తెలుస్తుందని భావిస్తున్నారు.

మధ్య ప్రదేశ్‌లో గ్వాలియర్ ద్విసభ్య నియోజకవర్గంనుంచి శ్రీ రాధాచరణ్ (కాం-జనరల్), శ్రీ మురళీ ప్రసాద్ (కాం-రిజ). ఉజ్జయినిలో శ్రీ రాధేలాల్ వ్యాస్ (కాం), యిందూరులో లోక్ సభకు విజయం సాధించారు.

ఒరిస్సా రాష్ట్రంలో భువనేశ్వర్ నుంచి శ్రీ నర్సింగ్‌చరణ్ పట్టనాయక్ సింఘార్ (కా) గెలుపొందారు.

కోరాపుట్‌లో జగన్నాథ రావు గెలుపు

కోరాపుట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ ఆర్. జగన్నాథరావు, గణతంత్ర పరిషత్తు అభ్యర్థి శ్రీ హెచ్. ఆర్ పరీహారాలను ఓడించి లోక్ సభకు ఎన్నిక అయినారు. శ్రీ పరీహారాలు కొంతకాలంలో కాంగ్రెస్‌లో కార్యకర్త.

రాజస్థాన్‌లో బన్స్వారాలు నుంచి శ్రీ కాలూరామ్ (కాం-రిజ) గెల్చారు.

అస్సాం రాష్ట్రంలో కాచార్ మైదాన్ పర్వత ప్రాంత నియోజకవర్గం నుంచి శ్రీ ద్వారికాదాస్ కేశన్ (కాం) లోక్ సభకు గెలుపొందారు.

భారత విధానం: నెహ్రూ హెచ్చరిక

(1 పేజీ తరువాయి)

పంచవర్షాల పనితీరు ప్రశ్నను ఇప్పుడు ఎందుకు చేస్తున్నారో మాకు అర్థం కాకుండా వుంది. అయినా నేను ఈ సమస్యను ఎందుకు భద్రతామండలికి తీసుకుపోయింది చెబుతాను. అప్పుడు గనుక ఆ సమస్యను అక్కడికి తీసుకుపోతేతోటే పాకిస్తాన్‌తో యుద్ధానికి దిగవలసి వుంటుంది గాబట్టి, తీసుకుపోయాను. అది తప్పకూడదు. కాని పరిస్థితి అది. ఆ పరిస్థితిలో యుద్ధం తప్ప, అందుకు తున్నమార్గం భద్రతా మండలి దగ్గరకు పోవడం ఒక్కటే వుంది. అప్పటికి ప్యాకం త్ర్యం వచ్చి రెండు నెలలు కావలేదు. అప్పుడే యుద్ధం వచ్చిపడ్డంత పని అయింది. లేకపోతే అన్ని సమస్యలు అట్లా గే వున్నాయి. మరికకలహాలు జోరుగా సాగుతున్నాయి అప్పుడు యుద్ధం ఎవరికీ ఇష్టం లేదు. భద్రతామండలి దగ్గరకు పోవడానికి అది సిద్ధకారణం. ఇంకా ఇతర కారణాలు గూడా వున్నాయి. అదికాక, మనం బల్లెం, బల్లెంపోయినా, అప్పుడు ఈ సమస్య ఏదో ఒకరకంగా ఆ మండలి ముందుకుపోయేది.

"సభ్యులు గనుక ఒకసారి ఆ కాలం నాటి పత్రికలను తీసిచూస్తే, అప్పుడు కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణను గురించి, మనం ఎంత ఆందోళనం చెంది వున్నదీ తెలుస్తుంది. అప్పుడు జరిగిన కాశ్మీర్ సంఘం కేసాన్ని కాగా కప్పిపెట్టాయి. కాశ్మీర్‌లో దురాక్రమణ జరిగిందన్న భయం కల్గి, ఆ కష్టాన్ని మనం, పడలేదు. ఇందువల్ల మనం అనుకున్నది, చేయదలచుకున్నది, అంతా తారుమారై పోతుందే మోనని చాలా బాధపడ్డాము. ఈ సమస్యను మనము, పాకిస్తానువారు కలిసి. సమితి ముందుకు తీసుకుపోతే కానుంటుందని గూడా ఆలోచన జరిగింది. పాకిస్తాన్ పైశ్యాలను తొలగిస్తే, ఈ పని ఇద్దరం కలిసి చేయడానికి అప్పుడు మనం సంసిద్ధతను గూడా సూచించి వున్నాము"

కాశ్మీర్ చేరికపై తీర్పు కోరలేదు

"అయితే ఇప్పుడు మనం భద్రతా మండలికి వెళ్ళవస్తుడు, కాశ్మీర్ మనలో చేరడాన్ని గురించిన తీర్పుకోసం వెళ్లలేదు. అసంఖ్యాకమైన సభ్యులు మరిచిపోతారు. కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ జరిగింది గనుక, అదురాక్రమణను అరికట్టి, పాకిస్తాన్ అక్కడినుంచి తప్పక పోయేటట్లు చూడవలసిందని కోరుతూ వెళ్లాము."

పౌంట్‌బాటెన్‌ప్రమేయం ఏమీ లేదు

ఈసందర్భంలో అప్పుడు మనకు గవర్నర్ జనరల్ గావున్న, లార్డ్ మౌంట్ బాటన్ ఒత్తిడివలన, భద్రతా సంఘం దగ్గరకు పోయామనిగూడా అంటున్నారు. అది నిజంగాదు. మౌంట్ బాటన్, బట్టి గవర్నర్ జనరల. ఆయన అప్పుడు అట్లానే వ్యవహరించాడు. భారతప్రభుత్వమే ఈనిర్ణయం చేసింది. సైనిక విషయాలలో తప్ప, మరో విషయంలో ఆయన సలహాను భారత ప్రభుత్వం ఎప్పుడూ కోరలేదు. పాకిస్తాన్, భారతదేశాలమధ్య యుద్ధాన్ని తప్పించడానికి అప్పుడు భద్రతా సంఘం దగ్గరకు వెళ్ళాము. కాని అభద్రతా సంఘం అసలు విషయాన్ని పట్టించుకోక, ఇతర విషయాలమీద సుదీర్ఘ ఉపన్యాసాలు దంచే, అది మనదురదృష్టం అని అనుకోవాలి. అప్పటినుంచి ఇప్పటికి ఎన్నో సార్లు ఈ కాశ్మీర్ విషయం గురించి అభద్రతామండలి చర్చించింది. ఆ అన్ని సార్లు సందర్భంలేని సంగతులను సూర్చే, అక్కడుండలి చర్చించింది.

జారింగ్ దౌత్యం

"ఇప్పుడు శ్రీ జారింగ్ అనే ఆయన అభద్రతాసంఘం ప్రతినిధిగా ఇక్కడికి వచ్చివున్నారు. ఆయన స్వీడిష్‌వారు. అందుకు ఆయన్ను గౌరవిస్తాము. భద్రతా మండలి ప్రతినిధిగనుక, మాట్లాడుతాము. ఆయనకు ఇష్టం వచ్చిన విషయాన్ని సూర్చి మనతో మాట్లాడవచ్చు. మనకు అభ్యంతరం ఏమీ లేదు. కాశ్మీర్ విషయంలో మన వైఖరిని సూర్చి ఆయనకు అన్ని మాటాలు చెప్పాము తుంటే, ఆయన అడగకపోయినా తెల్పుకోవచ్చు మన విధానం ఏమిటో శ్రీ కృష్ణమేనన్ భద్రతామండలిలో వివరించే వున్నారు. వాస్తవానికి క్రమంగంలో గూడా ఆ విధానం స్పష్టంగా తున్నా, స్పష్టంగా వుంది. అందులో మార్పు ఏమీ తుంటకు ఇది అంతా గ్రహించాలడం మంచిది."

భారత విధానంపై మీనన్ వివరణ

"భద్రతామండలిలో మన ప్రతినిధి మన విధానాన్ని, కొంచెం విస్తరంగా వివరించవలసిన అవసరం ఏర్పడింది. గడచిన 6, 7 సంవత్సరాలంగా, ఈ సమస్యను సూర్చి ఎంతో గందరగోళం సృష్టింపు అయింది. అనవసర విషయాలను సూర్చి చర్చలు జరిగాయి. ఇతర దేశాలలో పత్రికలు, వ్యక్తులు, దీన్ని సూర్చి తెలిపింది కొంత, తెలియచేయంది కొంత, మాట్లాడుతూ వచ్చారు. ఈ మనుష్యులలో కొందరు యోగ్యులు, శ్రద్ధావంతులు. పత్రికలలోగూడా అంతే. ఈ గోలలో అసలు విషయాలు మరుగున పడిపోయినాయి. వాటిని తిరిగి బయటికి తోడవలసిన అవసరం కల్గింది. అన్ని విషయాలను తిరిగి ఎత్తుకోక తప్పలేదు. అక్కడ శ్రీ కృష్ణమేనన్ భద్రతామండలిలో చెప్పారు."

"శ్రీ మేనన్ ఈ వివరణవల్ల భద్రతామండలి సభ్యులలో కొంత మార్పు వచ్చిందని చెప్పక తప్పదు. అయితే ఆ మండల్ది సభ్యులు అనుకూలించిన తీర్మానంలో అసలు విషయాలు ప్రస్తావించి ఏమీ లేదు. మనం ఎత్తిన అంశాలను సూర్చిన ప్రస్తావన లేదు. అది వారిలో ఇప్పుడు ప్రారంభం అయిన కథకాదు; అది మంచి వారి పద్ధతి ఇట్లాగే వుంది. అసలు సమస్యను ఎత్తుకోకపోవడం; అది వచ్చి పడ్డాక దాటవేయడం; అసలు విషయానికి సంబంధం లేని సంగతి సూర్చి చర్చించడం; తీర్మానించడం—ఇదే, ఈ మండలి సభ్యులకు."

"అయితే మనవాదం ఏమిటో వారికి స్పష్టంగా విన్పించాము. అందులో ఇక ఎటువంటిమార్పు వుండదు."

ఈ కాశ్మీర్ సమస్యసూర్చి కొన్ని కొన్ని పత్రికల వార్తలను చదువుతుంటే, అవి ఇంత అజ్ఞానంలో పడి కొట్టుకుంటున్నామా! అని ఆశ్చర్యం కల్గుతూవుంటుంది. భారతదేశం అంతర్జాతీయంగా ఎలా ఒప్పందాలు పడి, వాటిని ఇప్పుడు పాలించడం లేదని, ఈ పత్రికలు ప్రచారం సాగిస్తున్నాయి. పాకిస్తాన్ ప్రతినిధులు అట్లా మాట్లాడ్డంలో ఆశ్చర్యం ఏమీ లేదు. పాకిస్తాన్ వారికి బాధ్యత, బందలు, ఏమీ లేవు. కాని పత్రికలు, విషయం తెలుసుకోలేకపోతే మనుష్యులుగూడా పాకిస్తాన్ వాళ్లిలాగే మాట్లాడుతూ వుండడం చూస్తే, ఆశ్చర్యం కల్గుతూవుంటుంది. భారతదేశం ఎటువంటి జాగ్రాన్ని పాటించకుండా లేదు. మనం ఒకసారి ఇచ్చి జాన్ని కాటింది ఎప్పుడూ లేదు. ఇది నేను స్పష్టంగా చెబుతున్నాను."

మండలి తీర్మానం

గత సంవత్సరం జనవరి మధ్యలో ఎప్పుడో, తిరిగి ఈ సమస్య భద్రతామండలిలో చర్చకు వచ్చింది. జనవరి 26వ కాశ్మీర్ ఏదో ఘోరం జరగబోతున్నట్లు అప్పుడు ఒక గోల బయలుదేరింది. మనం అప్పుడే స్పష్టంగా చెప్పాము. కాశ్మీర్ లో ఎలాంటి రాజ్యాంగపరిషత్తు రద్దవడం తప్పకుండేదో మీజరగనటి చెప్పాము. అయినా అగోల వదలలేదు. భద్రతాసంఘం ఏమీ చెయ్యకుండాటూ ఒక తీర్మానంచేసింది. భారతప్రభుత్వం వేలుగూడా కదపలేదు. కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు రద్దు కావడం తప్ప ఆరోజున ఇంకా జరిగిందేమీ లేదు.

ఇది జాతుపన్నుకు పట్టినజబ్బో, ఇతరులకు పట్టినజబ్బే అర్థంకావడంలేదు. ఇందులో ఒక అభిప్రాయాన్ని సూర్చి కాదు. పరిశీలన జరుగుతున్నది, యథార్థ విషయాలనుగురించి మనం మాట్లాడుకున్నాము. అయితే ఈ మనుష్యులు, ఈ పత్రికలు మహాగొల చేసాయి. నేను అందర్ని సవాలుచేస్తున్నాను. అంతర్జాతీయంగా ఇచ్చినమాటలను భారతదేశం అతిక్రమించింది ఎక్కడో చూపించమంటున్నాను."

మనపై దెబ్బతియ్యాలని కుట్ర

ఇదంతా ఎందుకు జరిగిందో, జరుగుతోందో, తెలియదు. మనం అంతర్జాతీయ వ్యవహారాలలో, ఒక నీతిలో, ఒక నియమంతో వ్యవహరిస్తున్నాము అందుచేత అక్కడి మనల్ని దెబ్బతియ్యాలని ఈ అందరు ఆలోచించినట్లు కన్పిస్తుంది. అసలు సంగతి ఏమిటో తెలుసుకోకుండా ఒక్కొక్కటి కన్పిస్తుంది. మీరు పరకంగా అన్ని చూడండి. ఇందుకు ఇంకో అర్థం కన్పించదు. ఇది అశ్చర్యం."

సైనిక కూటాల్తో ముడి

"ఇంకా, ఈ సమస్యకు, మరి కొన్ని ఇతర సంగతులకు ముడిపెట్టి ఏర్పడ్డాయి వాటితో మనకేమీ సంబంధంలేదు. బాగ్దాద్, మనిలా సైనిక కూటాలను తీసుకువచ్చి, ఇక్కడ ముడిపెడుతున్నారు. నేనుకాదు తప్పని చెప్పింది; పాకిస్తాన్ ప్రభుత్వం చెప్పింది. పాకిస్తాన్ ప్రధానమంత్రి, ఆ ప్రభుత్వం ప్రతినిధులు, కోరినా ఈ సైనిక కూటాలను గురించి ఉపన్యాసాలు దంచేస్తున్నారు. అది ఇది అంటున్నారు. ఇంకా ఏమిటో, ఏమిటో అంటున్నారు.

మంచితనమే మనతప్పు

"మనం మంచుగా నే, ఇంతో బాగుగా ప్రవర్తించి వుండవలసింది. కాని అట్లా చెయ్యలేదు. చేసిన తప్పేమన్నా వుంటే, అది కాంతిలోనం, మంచిగా మసలాము. ఇది, మనం చేసిన తప్పు మన విధానానికి కాంతి విధానం. అందులోను మనం సమాధానాన్ని కోరుతున్నాము. పాకిస్తాన్‌తోనూ, కోరుతున్నాము. ఎల్లకాలం పాకిస్తాన్‌తో ఈ రకంగా వుంటుందా? తెలియదు. అందుచేత స్నేహాన్ని మనగుర్తులో పెట్టుకుని వ్యవహరిస్తున్నాము. అందులోనేమీ తప్పులాయకగా, మెత్తగా వ్యవహరించాము.

జలం ఎందులో ఉంది

"ఈ విధానం పక్షంలో కొందరికి, బయట కాలా మందికి నచ్చని మాట నిజమే! కాశ్మీర్ కోసం గూడా జరిగింది. మత్స్య ఎండుకు చెబ్బకు చెబ్బకొట్టిన, అని పిలవమన్న అడుగుతున్నారు ఎందుకు నీ జలాన్ని చూపించలేదు, అంటున్నారు. కాని జలాన్ని చూపించవానికి బహుమూర్గాలు తీశాయి. తూరికి కనబడగా కాశ్మీరంత మాత్రం చేత అది బలం అనిపించుకోదు. అట్లా బాగటమే బలం అనుకునే దేశాలు లేవు పోలేదు. మన దేశం వాళ్లిల్లాది కాదు. దేశాన్ని ఆర్థికంగా బలపరుచుకుంటే, పారిశ్రామికంగా అభివృద్ధిపరుచుకుంటే కీలాన్ని కొంతొందించుకుంటే ఆ బలం వస్తుందని మనం విశ్వసిస్తున్నాము. మనల్ని సమస్యలు ఎదుర్కొంటుంటే, ధైర్యంతో వాటిని, మనం ఎదుర్కొంటున్నాము. పరిష్కరించుకుంటున్నాము. ఆ పద్ధతిలోనే మన బలం అంతా తుంది.

ఈ సమస్యలన్నీ పైకేసేమి, పశ్చిమ ఆసియాలో జరిగిన సంఘటనవల్ల పైకేసేమి, కామన్‌వెల్తుతో సంబంధాలు కెంచుకోవడం మంచిదని కొందరు సూచిస్తున్నారు. అది సరియైన భావం కాదు. ఇప్పుడు అసలు కామన్‌వెల్తు స్వరూపమే మారిపోతోంది. కొత్తగా ఘనాజాన్యం ఒకటి ఇందులో చేరింది. ఇంకా రెండుమూడు నెల్లోనులయా చేరుతుంది. ఇట్లాదాని స్వరూపం మారిపోతోంది కామన్ వెల్తు సభ్యత్వాన్ని, రెండు పరీక్షలకు నిల్చి మనం చూస్తున్నాము. (1) మన విధానాలకు, ఈ కామన్ వెల్తుసభ్యత్వం అడ్డంకుస్తోలదా? వస్తే అందులోంచి మనం తప్పుకోవచ్చు. కాని అది అడ్డంకాకపోవడం లేదు అందువల్ల ఆ తెగ కెంపుల ప్రసక్తిలేదు (2) ప్రపంచంలో ఎన్నో నిచ్చెన్న శక్తులు పనిచేస్తున్నప్పుడు, ఒకరితో వున్న స్నేహాలు బంధాలను, తెంపుకోవడం మంచిదా? నా అభిప్రాయంలో ఈ స్నేహాలు బంధాలు అధికం కావడం మంచిది. మనకు అనేక కీలాలతో అనేకరకాలైన అనుబంధాలు వున్నాయి. బర్మాతో, ఈజిప్టుతో, మరి ఇంకా కొన్ని దేశాలతో మనకు వున్న అనుబంధాలు అతి చిక్కగావున్నాయి. ఆ సంబంధాలను పెంచుకోవడం కష్టంగాని, తెగ కెంపులు చేసుకోడం కష్టంకాదు. మన విధానాలకు ఏమి అడ్డం వచ్చినా, కామన్‌వెల్తుతో మన సంబంధాలు నిలవ్వవు అయితే ఆ కామన్‌వెల్తు మనకు అడ్డం రావడం లేదని తెలుస్తూనేవుంది. అందులో ఏదేశం విధానాన్ని ఆదేశం అనుసరిస్తోంది. అందువల్ల ఈ తెగ కెంపులు అవసరం.

గోవా సమస్య

గోవాను సూర్చిన ప్రసక్తిని గూడా ఈ చర్చలో కొందరు సభ్యులు తెచ్చారు. అది చిన్నప్రాంతం. దాని విస్తీర్ణము మన ఆర్థిక స్థితికి చేయూతనేలేదు; నష్టమూ లేదు. అయినా అదిమనకు చాలాముఖ్యమైన సమస్య. ఇటువంటి ఇప్పుడుగూడా ఇంకొకటి వస్తుగడం మనకు బాధకరంగా వుంటుంది. అయితే దీనితో ఇంకా అనేక సమస్యలు ముడిపడివున్నాయి. మనం శాంతిసహకారాలను విధానాలుగా పెట్టుకున్నప్పుడు, ఈ గోవాని విషయంలో వాటిని అతిక్రమించడం అంటూవుంటారు. ఇదిఒక్క నీతిని సూర్చిన సమస్యమాత్రమే కాదు. ఇందులో ఎన్నో వ్యవహారాలు ఇమిడి వున్నాయి. ప్రపంచంలో ప్రతిఒక్కరికి, ఈ గోవా, ఏదోఒక్కరోజున, భారతదేశంలో చేరిపోవలసివున్నదని తెలుసు. కాని ఇదొక్క మైనసమస్య. అందువల్ల ఫలాలాకార్యక్రమం ప్రకారంపనిజరుగుతుందని మాత్రం చెప్పలేను."

బాండుంగ్ సభను ఇంకో సారి జరిపితే బాగుంటుందని అంటున్నారు కొందరు. అది ఎప్పుడో ఒకప్పుడు జరుగుతుందనే ఆశిస్తున్నాను. కాని తటస్థ సభ్యులను, మొదటిబాండుంగ్ సభకు హాజరైనవారిలాగా అన్నింటిని సూర్చి పరిశీలన చేయవలసినదిగా కోరుతున్నాను. ఏదేశం ఎట్లాఎట్లావస్తున్నదీ ఏమిచేస్తున్నదీ, గూడా చూచినట్లయితే దిగా కోరుతున్నాను. ఇప్పుడు ఇక రెండోబాండుంగ్ సభ జరగడం లో లాభం ఏమున్నా వుందేమో ఆలోచించ వుంటున్నాను.

స్వీడిష్ ప్రధాని అభిప్రాయం

స్టాక్‌హోం, మార్చి 20: ప్రపంచ శాంతిసాధన తీర్పు ప్రకారం కాశ్మీరు సమస్యను పరిష్కరించుకోవడం సరుంజనంగా కనిపిస్తోందని, భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలు ప్రస్తుతలిఖాజాన్ని అనుసరిస్తే, పై పరిష్కార సూచనకు ఉభయులచేతా అంగీకరింప చేసేటట్లు కృషి చేయవచ్చునని స్వీడన్ పార్లమెంటు ఎగువసభలో విదేశాంగ విధాన మంత్రి జరిగిన చర్చా సమయంలో స్వీడిష్ ప్రధాని శ్రీ ఎర్లాండర్ తెలిపాయ.

ఇదే ప్రకటనను మరుక సభలో విదేశాంగ మంత్రి శ్రీ ఓహ్లిన్ అన్నారు.

ఆశ్చర్యంలో జనవాక్యం జరగకపోతే భారతదేశం అంగీకరించినది పాకిస్తాన్ వాదిస్తోంది. జనవాక్యం ద్వారా కాశ్మీర్ సమస్యను పరిష్కారం చేయాలనే ప్రతిపాదనను భారతదేశంలోకూడా తీవ్రంగా వ్యతిరేకిస్తూ, జనవాక్యం తీసుకోవడం సరం తేలుండాలే భారతదేశంలో కాశ్మీరు చేరిక శాశ్వతమైనదని భారతదేశం పేర్కొంటోంది. ఇందువల్ల, శాశ్వతత్వానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైనటువంటి విషయాలపై ఉభయులు వేరువేరు వాదనలు చెప్తున్నారనిస్పష్టం అవుతోంది.

ఏదో ఒకరూపంలో శాశ్వతత్వ ప్రకారం పరిష్కారం కావడం సమంజసంగా కనిపిస్తోంది. శాశ్వతత్వ పరిష్కారానికి ఉభయులూ అంగీకరిస్తే ఈ సమస్య ఎంతో సులభముగా పరిష్కారం చేయవచ్చు. కాని, ఉభయులూ

గ్రంథాలయాల అభివృద్ధికి తగువారిని కూడగట్టుకొని పనిచేయడం ముఖ్యం

ఖమ్మంమెట్టు మహాసభలో సమస్యల సమీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ఖమ్మంమెట్టు, మార్చి 19: దేశంలో నిరక్షరాస్యత నిర్మూలించడానికిఇంకా యురుకుగా ప్రయత్నాలు సాగాలనీ, గ్రంథాలయోద్యమంలో అనుభవం గడించి, నిష్ణులైనవారి సహకారాన్ని ప్రభుత్వం తీసుకోవాలనీ, గ్రంథాలయాలకి సంబంధించిన చట్టాలకి స్పష్టమైన వివరణలతోపాటు కొన్ని సంస్కరణలుకూడా జరగాలనీ, గ్రంథాలయోద్యమాలకీ, గ్రంథాలయ సంఘానికీ అవసరమైన ఆర్థిక సహాయం, ప్రాంతీయాంధ్రవల్లనిన బాధ్యత నేటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంమీద వుందనీ, గత రాత్రి యిక్కడ జరిగిన 60 ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభల తొలి బహిరంగ సమావేశంలో, అధ్యక్షుడు డాక్టర్ శ్రీ మల్లవరపు వెంకట కృష్ణారావు అన్నారు.

మహాసభలు నిన్న ఉదయం ప్రతినిధుల సమావేశంతో ప్రారంభమయినాయి. గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం, శ్రీయుతులు కోటాటి నారాయణరావు, అయ్యంకి వెంకటరమణయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, యం. యస్. రాజలింగం, గ్రంథి కన్నయ్య పంతులు, పెమ్మరాజు బాపిరాజు తదితర ప్రముఖులేకాక, తెలంగాణా ప్రాంతానికి చెందిన తొమ్మిదిజిల్లాల విద్యాశాఖాధికారులు సభా కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ సుంకుల ఆదికుటుంబరావు స్వాగతం పలుకుతూ, ఆంధ్రప్రదేశ్ నిర్మాణం జరిగిన తరువాత, తెలంగాణా ప్రాంతమైన ఖమ్మం పట్టణంలోనే ప్రప్రథమంగా యీ మహాసభలు జరగడం చాలా ఆనందకరమైన విషయం అన్నారు.

ప్రారంభ సభా ప్రారంభంలోనూ ఆహ్వానితులైన ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా మంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు పంపిన ప్రారంభోపన్యాసం చదివారు.

"ఆశేషులు విజ్ఞానులూ, పెద్దలూ అంధ్రదేశంలో గ్రంథాలయోద్యమానికి తమ జీవితాలను స్వాతంత్ర్యం అంకితం చేశారనీ యిదివరకే పవిత్రమైన ఉద్యమమనీ శ్రీ పట్టాభిరామారావు తమ ప్రారంభోపన్యాసంలో తెలిపారు.

"అన్నిదానాలలోకీ విద్యాదానం ఉత్తమమైంది. విద్యనుండి సమధిక విజ్ఞానం పొందినవాడు ప్రపంచంలో శాంతి సౌఖ్యాలు యేర్పడతాయి. ప్రతి పౌరుడూ, గ్రంథాలయాన్ని దేవాలయాన్ని దర్శించినట్లు దర్శించాలి. విద్యాదానానికి గ్రంథాలయాలని మించిన ఉత్తమసాధనం మరొకటి లేదు. గ్రంథాలయాలకీ, యీ ఉద్యమానికీ రాజకీయాలతో యేమాత్రం సంబంధం వుండరాదు. విజ్ఞానయాత్రలో అందరినీ సంఘటితపరిచే వేదికగామాత్రమే యిది ఉపకరించాలి. ప్రజాసేవనే ముఖ్యకర్తవ్యంగా భావించి, ప్రజల్లో విజ్ఞానాన్ని పెంపొందించాలి. విజ్ఞానంలేని ప్రజానీకం తైలహీనమైనదీపంలాంటిది. ప్రజల్లో విజ్ఞానం ఉద్భవించబడనిదే ప్రజాస్వామ్యం కూడా బలపడజాలదు. మన ప్రభుత్వం ఈ విషయాన్నిగురించి తనప్రయత్నాలు సాగిస్తూవుంది. మహామేధావులైన శ్రీ॥ శ్రీ॥ కొమర్రాజు లక్ష్మణరావు పంతులుగారు, సురవరం ప్రతాపరెడ్డిగారు తదితర ప్రముఖులున్నూ, శ్రీ యుతులు, బూర్గుల రామకృష్ణరావు, మాడపాటి హనుమంతరావుగారల మొదలైన వారున్నూ, నిరంతరం ప్రయత్నాలూ సాగించి, తెలంగాణాలో కూడా గ్రంథాలయోద్యమాన్ని నిర్వహించారు. తెలంగాణా యింకా పనుకబడివున్నది. ముఖ్యంగా తెలంగాణా అభివృద్ధిని గురించి ప్రభుత్వం తన ప్రయత్నాలను జరుపుతోంది. యిందుకు ప్రజల సహకారం అత్యంతావసరం. విజ్ఞానానికి సంబంధించిన పథకాలన్నీ ఒక్కసారిగా వ్యాప్తిలోకి తేవడం చాలా వ్యయంతోకూడుకొన్నపని. యిదంతా క్రమంగా జరగాలి. అయినప్పటికీ, మనం, కాలంకోసం నిరీక్షిస్తూ కూర్చోవడం పడిపడదు. స్తోకతిగలవారంతా యీ ఉద్యమానికి సర్వవిధాలా సహాయపడి ముందుకు తీసుకొనివెళ్లాలి" అని కూడా శ్రీ పట్టాభి రామారావుగారన్నారు.

గ్రంథాలయాల్లో చౌకబారు సాహిత్యానికీ, నైతికంగా తప్పుత్రోవపట్టించే సాహిత్యానికీ స్థానం వుండరాదనీ, స్త్రీల ఉపయోగార్థం సంచార గ్రంథాలయాలను కూడా నిర్వహించాలనీ, దేవాలయాలలాంటి గ్రంథాలయాలలో, కాళిదాసు, నన్నయ, తిక్కనలాంటి మహామహులను ఆరాధించాలనీ శ్రీ పట్టాభి రామారావు ప్రసంగంలో వుంది.

శ్రీ మల్లవరపు వెంకట కృష్ణారావు ఆహ్వాన సంఘానికి కృతజ్ఞతలు తెలియపరుస్తూ ఇలా అన్నారు. "దేశంలో నేడు నిరక్షరాస్యతి అధికంగా వుంది. నిరక్షరాస్యులయిన ప్రజలకి దేశంలో జరిగే విషయాలు తెలుసుకొనే పాపకాశం లేదు. అందరికీ సమానమైన ఓటు హక్కునుబట్టి జరిగిన ఆ ఎన్నికల అనుభవంద్వారా పరిశీలిస్తే, దేశంలో ప్రజలకి వాస్తవ విషయాలను తెలుసుకొనే అవకాశం లేకుండా వుండన్నది స్పష్టపడుతోంది. మన దేశీయ శాస్త్రీయ విషయాలను గురించీ, సంస్కృతి, వాయకత్వాలను గురించీ, నిర్మాణ కార్యక్రమాలను గురించీ, వాస్తవ సమాచారాన్ని ప్రజలకి అందించాలి. ఇలా అందించడానికి ఒక మహోత్తమమైన సాధనం గ్రంథాలయోద్యమం 'అని స్పష్టపడుతోంది. స్వరాజ్యానికి నిజమైన అర్థాన్ని కల్పించి, సంక్షేమ వ్యవస్థని రూపొందించగలగాలంటే, అజ్ఞానం, అవిద్యతొలగి పోవాలన్నది నిర్వివాదాంశం. 1951 జనాభా లెక్కల ప్రకారం, నూటికి 16మంది మాత్రమే మన దేశంలో అక్షరాస్యులని తెలుస్తుంది. వీరైనా చాలా భాగం అక్షరాస్యులే కాని అంతా వేత్తిలుకారు. వీరి విజ్ఞానాభివృద్ధికి తగిన సదుపాయాలు వీరికి అందుబాటులోలేవు. ఇలాంటి పరిస్థితి దేశంలో ఏర్పడివున్నన్నాళ్లూ, స్వరాజ్యానికి సరియైన అర్థం లభించదు. అభివృద్ధిని సాధించడం కూడా యీ పరిస్థితిలో కష్టతరమే. దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొన్న ప్రతివారికీ, ప్రథమంగా, గ్రామాల్లో నిరక్షరాస్యత యెలా నిర్మూలించబడుతోందన్న దే సమస్యగా గోచరిస్తోంది. యీ అవిద్యనూ, అజ్ఞానాన్నీ తొలగించడానికి మార్గాలను అన్వేషిస్తున్న ఫలితమే నేటి యీ గ్రంథాలయోద్యమమూ, యీ మహాసభల నిర్వహణమున్నూ. యీ ఉద్యమంలో గల కార్యకర్తలూ, ప్రముఖులూ అంతా, దీనికి తమ జీవితాలను అంకితంచేసి, యెంతో అనుభవాన్ని గడించిన నిపుణులు. అన్ని విషయాలూ తెలిసినవారు.

"నిరక్షరాస్యతా నిర్మూలనకు శాసనరీత్యా యే మార్పు దేశంలో కల్పించినప్పటికీ, యీ ఉద్యమంపట్ల ఉత్సాహమూ, శక్తిని ప్రదర్శిస్తున్నవారి సహకారాన్ని పొందడం అత్యంతావసరమున్న విశ్వాసం నాకు కలిగింది. మన ఆంధ్రదేశంలో జాజాపు వలభై సంవత్సరాల క్రితం రూపొందిన సజీవంగా నిలబడివున్న యీ గ్రంథాలయోద్యమం ద్వారా పెల్లుబికిన ఉత్సాహాన్నీ శక్తినీ సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత మన ప్రజాప్రభుత్వంమీద వుందన్న భావం కలిగింది. ఈ ప్రజోద్యమంలో గల శక్తుత్సాహాలను, ప్రభుత్వ శాసన కార్యక్రమాన్నీ సమన్వయం చేయవలసిన అవసరం యెంతైనా వుంది. శాసనాలకూ ఆదరణ పద్ధతులకూ సమన్వయాన్నీ సంబంధాన్నీ కల్పించడం గురించి ఆలోచించాలి. ఈ కార్యక్రమాలు యెలా ప్రవేశపెట్టాలన్న విషయాన్ని గురించి పరిశీలించాలి."

"ఆంధ్రదేశంలోగల గ్రంథాలయ సంఘం, తెలంగాణాలోగల గ్రంథాలయ సంఘం, యీ రెండూ ఏకీకృతమై ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘంగానూ, ఉద్యమంగానూ అవతరిస్తున్న శుభ సమయం యింది. ఈ మహా సభలకి ఒక ప్రత్యేక ప్రాధాన్యం వుంది. లోగడ ముదరాస్‌లోని గ్రంథాలయ శాసనం ఆంధ్రలో వర్తిస్తూ వచ్చింది. హైదరాబాద్ రాష్ట్రానికి వేరే ఒక ప్రత్యేక చట్టం వుంది. ఈ రెంటినీ సమన్వయ పరచవలసిన సందర్భంలో కొత్త సమస్యలూ సందేహాలూ అనేకం వుంటాయి. ఆంధ్రలో శాఖ విద్యామంత్రి క్రిందనూ, జిల్లాలలో విద్యాశాఖాధికారుల ఆధ్వర్యంలోనూ పనిచేస్తుంది. దీని నిబంధనలు పరిచి, గ్రంథాలయోద్యమంలో మంచి అనుభవం గడించిన ప్రత్యేకాధికారులను, రాష్ట్రం, జిల్లా స్థాయిల్లో కన్వీనర్లుగా నియమించి నడిపించాలన్నది నా నిశ్చితాభిప్రాయం. రాష్ట్ర స్థాయిలో యిది విద్యామంత్రి క్రింద వుండవచ్చుకాని, ప్రత్యేకంగా విద్యాశాఖకి లోబడిమాత్రమే చివరి వరకూ వుండరాదు."

"మదరాస్, హైదరాబాద్ శాసనాల్లో రేడియోలున్నాయి. 'స్టేట్ లైబ్రరీ అథారిటీ' అన్న పదానికి మదరాస్ చట్టంలో నిశ్చితమైన అర్థం కల్పించలేదు. ఇదొక సలహా సంఘంగామాత్రమే పనిచేస్తుంది. ప్రభుత్వమే దీన్ని చేస్తోందని భావించవలసి వుంది. 'స్టేట్ లైబ్రరీ కమిటీ'కి శేషం సలహా తీయడం పనిని మాత్రమే గాక, విధానమూ, ఆర్థిక వ్యవహారాలూ, అడుపు తిదికరాల్లో తగిన అధికారాలిచ్చి, దానిపైన విద్యాశాఖకి అధికారం దత్తం చేస్తే కొంతపని జరిగే అవకాశం వుంది. దీంతోపాటు, డైరెక్టరీ అధికారం మైన అప్పీలు చేయడానికి కూడా జిల్లాల్లోని సంఘాలకు అధికారం కల్పించాలి."

"లోగడ గ్రంథాలయాలు చక్కని పద్ధతిలో పనిచేస్తున్నచోట్ల, తిరిగి గ్రంథాలయాలను వ్యవస్థీకరించి పోటాగా నడపడం మంచిదికాదు. గ్రంథాలయాలలో అనుభవజ్ఞులైన కార్యకర్తలకు అవకాశం యివ్వాలి. ఉజ్జ్వలంగా నడుస్తున్న గ్రంథాలయాలకు అన్ని విధాలా సహాయంచేసి అభివృద్ధికి తోడ్పడాలి. గ్రామీణ గ్రంథాలయాల రిజిస్ట్రేషన్ విషయంలో శ్రీ కోటాటివారి సూచనలు సమంజసంగా వున్నాయి. అనుభవజ్ఞులైన వారి శక్తినీ, ఉత్సాహాన్నీ సద్వినియోగం చేసుకోవడమే ప్రజాప్రభుత్వానికి యెక్కువ సహాయకరంగా వుంటుంది. ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి యీ సూచనలను సానుభూతితో పరిశీలిస్తారని నా విశ్వాసం.

గ్రంథాలయ సంఘం పక్షాన, విద్యావేత్తలైనవారూ, గ్రంథసభ్యులూ, తదితర అనుభవజ్ఞులతో ఒక సంఘాన్ని యేర్పరిచి, ప్రభుత్వంలో యిందుకు సంబంధించిన అధికారులతో చర్చించేందుకు సిద్ధపడాలి. అప్పుడు ఆంధ్రప్రభుత్వం నుండి యితోధిక సత్ఫలితాలను పొందవచ్చునని కూడా విశ్వసిస్తున్నాది."

"జిల్లా సంఘాలలో గ్రంథాలయోద్యమ కార్యకర్తలకి అధిక ప్రాధాన్యం ప్రాతినిధ్యం వుండాలి. ఆర్థిక సంబంధంగా, సెస్సులతో కాలం గడపడం కన్నా పెద్దమొత్తాల విరాళం గ్రంథాలయాలకి లభించాలి. లేనిదే యే గ్రంథాలయమూ అంతిగా అభివృద్ధిలోనికి రాదు. గ్రంథాలయసంఘం అతి క్లిష్ట పరిస్థితుల్లో పనిచేస్తోందని స్పష్టపడుతోంది. ఈ ఉద్యమానికి ఆర్థిక స్తోమతి చాలా తక్కువగా వుంది. కేవలం త్యాగశక్తి, ఉత్సాహం కారణంగా నే యింతవరకూ పనులు సాగుతున్నాయి. యిందుకు ఆర్థికసహాయం కల్పించాలి. నేటి మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థికంగా అడ్డంకుల నన్నిటినీ అధిగమించదనే తేలదు. కాని, యీ గ్రంథాలయసంఘం అతి స్వల్పమైన సహాయంతో అత్యధిక కార్యక్రమం నెరవేర్చగలదనీ, ప్రభుత్వం ఆర్థికంగా కొంత సహాయంకల్పించి యీ సంఘం సేవకు అవకాశం కల్పిస్తుందనీ ఆశిస్తున్నాను."

"ప్రభుత్వోద్యోగుల్లో కూడా చాలామంది యీ ఉద్యమంపట్ల ఆసక్తి చూపేవాళ్లున్నారు. ప్రభుత్వశాఖలవారు, యీ సంబంధమైన ఉద్యమాలు కృషికి సమన్వయం కల్పించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. మంత్రులు యీ సమస్యను పరిష్కరించాలి. ఉదాహరణకి, ప్రాథమిక విద్యావిషయంలో ఆధ్వర్యం వహించిన మూలాల విద్యాశాఖకి దీనియందు శ్రద్ధ లేదన్న అందోళన వినపడులో సేవుంది. కాబట్టి, ఆయా రంగాలలో అభినివేశం వున్న వారినే కూడదీయాలన్న తలంపు ప్రభుత్వానికి యేర్పడినట్లు స్పష్టపడుతోంది. అజివిభంగా గ్రంథాలయోద్యమం విషయంలో కూడా జరగాలన్న సూచనలు పరిశీలించాలి. యిది ప్రభుత్వానికి అనుభవమే. సమన్వయాన్ని పరిష్కరించడం సమయం వచ్చింది. అవసరమైన సంప్రదింపులను అనుభవజ్ఞులతో ప్రభుత్వంపాటించాలి."

అనంతరం శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు తమ సందేశం యిస్తూ, గ్రంథాలయాలపద్ద అక్షరాస్యతా ప్రచారం జరగాలన్న అంశాన్ని గ్రంథాలయాల నిర్వాహకులు అర్థిస్తూ చూస్తున్నట్లు విదితమవుతున్నదనీ, యిది చాలా పొరపాటనీ అన్నారు. "అక్షరాస్యులు అధికమైనకొద్దీ గ్రంథాలయాలు ఉనికికి పార్శ్వకత యేర్పడుతుంది" అన్నారు. గ్రంథాలయాలకి గిరాకీ ఫ్లార్లను సృష్టించుకోవాలంటే, విద్యాశాఖలు విద్యాప్రబోధం తప్పక జరిపితీరాలి. పురాణపఠనం మూడిరిగానే, ఒక నిర్దిష్ట సమయానికి గ్రంథాలయాల్లో వాచకపఠనం యేర్పరిచి, ప్రజలను యిందుకు అలవాటుపరిచేలా సిద్ధపడాలి. ఇందుకు విజ్ఞానవంతులైన వారిని అన్నిరంగులలో యేర్పరచాలి" అన్నారు.

తరువాత శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య ప్రసంగిస్తూ - విదేశాలలోని గ్రంథాలయోద్యమాలను గురించీ, స్వదేశోద్యమాలను గురించీ చాలాసేపు వివరించారు. మనదేశంలో తగినంత సహాయంలేని పరిస్థితిలో యిది నిరుత్సాహంగా వుందన్నారు. లోగడ యీ విషయాలను గుడిపాడలో విద్యామంత్రికి నివేదించగా, ప్రభుత్వంచాలా యిబ్బందిలో వుందనీ, పనకబడిన తెలంగాణా ప్రాంతాభివృద్ధికి దృష్టిని కేంద్రీకరించాలనీ, అయినా, కొద్దో గొప్పో దీన్ని గురించి ఆలోచిస్తామనీ సమాధానం యిచ్చారు. అది త్వరలో జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు.

శ్రీ మాదిరాజు రామకోటీశ్వరరావు ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమాన్ని గురించి వివరంగా సుదీర్ఘంగా ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం నివేదికను వినిపించారు.

శ్రీ గొతు లక్ష్మన్న, ఆంధ్ర ప్రదేశ్ శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, శ్రీ గోపాలరావు ఎర్రోటే, ఆంధ్ర రాష్ట్ర పంచాయితీ సంఘ కార్యదర్శి శ్రీ వి. సుబ్బారావు, మదరాసు గ్రంథాలయాల సంఘం తదితర ప్రముఖ వ్యక్తులూ, సందేశాలు పంపి వచ్చిన సందేశాలనూ, శుభాకాంక్షలనూ శ్రీ పాతూరి నాగభూషణం సభలో వినిపించారు.

అనంతరం శ్రీ గిరిజమూడశేషం రుద్రపు దేవి-బుర్రకథను చెప్పారు.

మహాసభా ప్రతినిధుల సమావేశం, స్థానిక విజ్ఞానసమితిక గ్రంథాలయంలో నిన్న ఉదయం ప్రారంభమైంది. ఆంధ్రదేశంలోగల అన్ని జిల్లాలనుండీ, సుమారు నూరుమంది ప్రతినిధులు వచ్చారు. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం, శ్రీయుతులు ఆర్. వి. రామలింగారెడ్డి, అయ్యంకి వెంకటరమణయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, కోటాటి నారాయణ రావు తదితర ప్రముఖులు తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన తొమ్మిది జిల్లాలనుండి జిల్లా విద్యాశాఖాధికారులు పాల్గొని, గ్రంథాలయ శాసనమీద చర్చలుసాగించారు. శాసనానికి సూచించవలసిన సవరణలనుగురించీ, శాసనంలో గలుగుచిన చేరికలనుగురించీ ప్రతినిధులు చాలామంది విమర్శనాత్మకమైన తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఆంధ్ర ఆదాయ వృద్ధికి ఆర్థిక మంత్రి సూచనలు

కేంద్ర ఎక్సైజులో ఎక్కువ వాటా, కొత్తపన్నులు అవసరం

ఈ యేడు ప్రణాళికా కార్యక్రమాలకు రు 34 కోట్ల 15 లక్షలు

హైదరాబాదు, మార్చి 21: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయవ్యయాలలో రాగల లోటు రు 6 కోట్ల 88 లక్షలూ భర్తీ చెయ్యడానికి జూన్ జూలైలలో కొత్తపన్నులు ప్రతిపాదించవచ్చుననీ, కేంద్రప్రభుత్వం ఎక్సైజుపన్ను వసూళ్లలో నించి ఇచ్చే వాటా, గ్రాంటుల్లుకూడా పెంచాలని ఆర్థిక పరిశీలక సంఘాన్ని అడుగుతున్నారనీ ఆర్థికమంత్రి శ్రీ కళా వెంకట్రావు శాసనసభలో నిన్న బడ్జెట్ ప్రతిపాదన సమయంలో తెలిపారు.

[ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం కొంత నిన్న ఆంధ్ర పత్రికలో ప్రచురితమయింది.]

నిన్న బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ, ఇన్‌కాం టాక్సులకి ప్రతిపాదనే అయినందువల్ల పూర్తి బడ్జెట్, కోటాయింపులను కొత్త శాసనసభ ఆమోదించే రూలింగా మొత్తం ఆయవ్యయాలలోనూ డోలాయమానతను ఆమోదించాలని శ్రీ వెంకట్రావు శాసనసభను కోరారు.

కేంద్రప్రభుత్వం పద్దనుంచి అందిన కొన్ని సూచనలు ఆధారంగా ఈ ఆయవ్యయాలను తయారుచేసినట్లు శ్రీ వెంకట్రావు చెప్పారు. అయితే ఆ సూచనలను బాగు తెలియవలసి వుంది.

ఈ బడ్జెట్ లెక్కలలో ఆంధ్ర తెలంగాణా ప్రాంత జాయింటుల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఉభయ ప్రాంతాలకూ విడివిడిగా బ్రాకెటుపూరు.

నిన్న ప్రతిపాదించిన లాక్కాలిక బడ్జెట్‌లో నిర్మాణ కార్యక్రమాల పెట్టుబడికి రు 28 కోట్ల 63 లక్షలు కేటాయించారు. ఇందులో రు 6 కోట్ల 84 లక్షలు నదీ ప్రాజెక్టులకు, రు 6 కోట్ల 25 లక్షలు విద్యుదుత్పత్తికి రు 4 కోట్ల 5 లక్షలు భవననిర్మాణానికి, రు 8 కోట్ల 80 లక్షలు నీటిపారుదల పరుపాలనాలకు నిర్మయించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రకారం 1957-58 లో కార్యక్రమాలకు రు 34 కోట్ల 15 లక్షలు కేటాయిస్తున్నారు. మొత్తం అయిదేళ్లకూ ప్రణాళిక ఖర్చులు రు 174 కోట్ల 46 లక్షలు అవుతాయి. ఈ యేడాది ఖర్చు రు 34 కోట్ల 15 లక్షలలో రు 24 కోట్ల 22 లక్షలు కేంద్రం వల్ల లభిస్తుంది. ఇందులో రు 8 కోట్ల 19 లక్షలు గ్రాంటుల రూపంలోనూ, రు 19 కోట్ల 31 లక్షలు అప్పుల రూపంలోనూ లభిస్తాయి.

సమాజ వికాస కార్యక్రమాలకు అమలు జరపడంలో అన్ని రాష్ట్రాలకంటె ఆంధ్రప్రదేశ్ ముందడుగు వేస్తూన్నదని శ్రీ వెంకట్రావు అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో అమ్మకపు పన్నులను ఆంధ్రప్రాంతపు పన్నుల స్థాయిలోకి తీసుకురాగలరు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయం కొంత పెరుగుతుంది.

1956 ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ప్రభుత్వాలు ప్రజలవద్ద తీసుకున్న ఋణాల లెక్కలుబట్టి ఈ యేడాది ఏడున్నరకోట రూపాయలు ఋణం తీసుకోడానికి ఏర్పాటు కావలసింది. కాని ఇటీవల ప్రభుత్వ ఋణపత్రాల ధరల పోకడలను గమనించి ఈ యేడు రు 5 కోట్లు మాత్రమే ఋణం తీసుకోడానికి నిర్ణయించారు.

భూమిశిస్తు సంస్కరణల సందర్భంలో ఇదివరలో శాసనం చేయగా మిగిలిపోయిన ఈనాము భూములకు ఈ యేడాది శిస్తు సంస్కరణలు ప్రవేశపెట్టగలరని శ్రీ వెంకట్రావు చెప్పారు.

ఏప్రిల్ 1 నుంచి దశాంశ పద్ధతిలో కొత్త నాణేలు చలామణిలోకి వస్తున్నందువల్ల లెక్కలన్నిటినీ కొత్తచలామణిలో కూడా తెలపడానికి ఏర్పాటు జరిగిందని తెలిపారు.

ఆంధ్ర తెలంగాణాల ఆయవ్యయాలు

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు విడివిడిగా తయారు చేసిన లెక్కల ప్రకారం ఆయవ్యయాలు ఇలా ఉన్నాయి:

ఆంధ్ర ప్రాంతంలో రెవిన్యూ ఆదాయం రు 30 కోట్ల 11 లక్షలు.

తెలంగాణా ప్రాంతంలో రెవిన్యూ ఆదాయం రు 30 కోట్ల 18 లక్షలు.

మొత్తం రు 60 కోట్ల 28 లక్షలు.

ఆంధ్ర ప్రాంతంలో రెవిన్యూ పద్దులో, ఖర్చు రు 83 కోట్ల 51 లక్షలు.

తెలంగాణా ప్రాంతంలో రెవిన్యూ పద్దు ఖర్చు రు 26 కోట్ల 2 లక్షలు.

మొత్తం రు 55 కోట్ల 53 లక్షలు.

నిర్మాణాలకు పెట్టుబడి పద్దులలో ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు రు 14 కోట్ల 67 లక్షలు, తెలంగాణా ప్రాంతంలో ఖర్చు రు 8 కోట్ల 96 లక్షలు: మొత్తం 28 కోట్ల 63 లక్షలు.

1957-58 లో కొత్త ఖర్చులు

1956-57 అంచనాల పద్దులపాటయిన జాబితాబట్టి 1957-58 అంచనాల్లో రెవిన్యూపద్దులో ఖర్చు రు 55 కోట్ల 53 లక్షలుకేటాయించారు.

ఇందులో పూసుకున్నవి ఇదివరకే ఏర్పాటయినవి ఖర్చులు రు 52 కోట్ల 85 లక్షలయితే, కొత్తఖర్చులు రెండో పార్టు పథకాలకు రు 2 కోట్ల 68 లక్షలు. ఈ రు 2 కోట్ల 68 లక్షలు వాయేళాఖల్లో ఏయే కార్యక్రమాలకు ఎంత కేటాయించారో కొన్ని నిన్న ప్రచురించాం. మిగతవి ఈక్రింద ఇస్తున్నాం.

ఆరోగ్య పాకశాలలకు రు 25 లక్షల 87 వేలు. వ్యవసాయాభివృద్ధి పథకాలకు రు 37 లక్షల 21 వేలు. ఈ పథకాలలో జాబితా వ్యవసాయ కళాశాలలో పరికరాల సదుపాయం, మాచ్‌ఖండ్ ప్రాంతంలో భూసార పర్యవేక్షణ, పండ్ల పరిరోధన కేంద్రస్థాపన, నూనె గింజల పరిరోధన కేంద్రం, ఇంకా అనేక పరిరోధన పథకాలుఉన్నాయి.

హైదరాబాదు నికిందరాబాదు నగరాలలో పాల సరఫరా పథకం అమలు జరపడానికీ, ఇతర సహకార వ్యవహారాలకు రు 10 లక్షల 15 వేలు కేటాయించారు.

కార్మిక సాంఘిక సంక్షేమ కేంద్రాల నిర్వహణ నిమిత్తం రు 1 లక్ష 32 వేలు.

ఉద్యోగుల భీమా పథకం కింద రు 2½ లక్షలు.

హరిజన గృహనిర్మాణ పథకం మొదలైనవానికి రు 37 లక్షల 56 వేలు.

సాంఘిక సంక్షేమ పథకాలకు రు 4 లక్షలు.

ఆరోగ్య ప్రమాణాలు పెంపొందించడానికి రు 2 లక్షలు.

ఇవి గాక, కుటీర పరిశ్రమలు లఘు పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాలలో పింగాణీ, రేడియో పరికరాలు, సైకిళ్లు పరికరాలు, గ్రామఫోన్ మూసలు, రేడియో ట్రాన్సిస్టర్లు ప్రాజెక్టర్ల అంగాంగాలు మొదలైనవి తయారు చేయించేవి ఉన్నాయి.

విజయవాడ విశాఖపట్నాలలో పారిశ్రామిక పేటల నిర్మాణకార్యక్రమాలున్నాయి.

బీదరి, పెండినగిసీ, గాజులు, పట్టు పరిశ్రమలను ప్రోత్సహించే కార్యక్రమాలున్నాయి.

నీటిపారుదల విద్యుచ్ఛక్తి పథకాలు

1957-58 అంచనాలలో నిర్మాణ కార్యక్రమాలకు పెట్టుబడి రు 28 కోట్లు సుమారుగాఉంది. ఇందులో తెలంగాణాప్రాంతంలో రు 8 కోట్ల 89 లక్షలు ఆంధ్రప్రాంతంలో రు 13 కోట్ల 94 లక్షలు ఖర్చుపెడతారు.

పాత నీటిపారుదల పథకాలలో తుంగభద్ర ప్రాజెక్టుకు రు 47 లక్షల 94 వేలు ఖర్చు కేటాయించారు.

తుంగభద్ర ఎగువకాలువకు రు 45 లక్షలు.

కృష్ణానది రోడ్డు వంతెనకు రు 66 లక్షల 22 వేలు.

కర్నూలు-కడప కాలువకు రు 59 లక్షల 26 వేలు.

దిగువపెన్నేరు ప్రాజెక్టుకు రు 6 లక్షలు.

పంకధార ప్రాజెక్టుకు రు 5 లక్షలు.

పైనవానితిప్ప ప్రాజెక్టుకు రు 34 లక్షల 34 వేలు.

కాల్వపాడు ప్రాజెక్టు ద్వితీయ పథకార్యక్రమానికి రు 2 లక్షల 15 వేలు.

పైనర్ ఇరిగేషన్ ప్రత్యేక పథకాలకు రు 25 లక్షల 78 వేలు.

తెలంగాణాప్రాంతంలో నీటిపారుదల ప్రాజెక్టులు కోయిల సాగరానికి రు లక్ష 66 వేలు.

పరశ్రీ సాగరానికి రు 5 లక్షలు.

మూసీప్రాజెక్టుకు రు 32 లక్షల 40 వేలు.

పైనర్ ఇరిగేషన్ పథకాలకు రు 34 లక్షల 96 వేలు.

నదీలోయ ప్రాజెక్టులు విద్యుచ్ఛక్తి పథకాలు

నదీలోయ ప్రాజెక్టులకు మొత్తం రు. 6 కోట్ల 84 లక్షలు కేటాయించారు.

ఇందులో ఈ క్రింది విధంగా ఖర్చులు కేటాయించారు: ఆంధ్రప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు రు. 8 కోట్ల 50 లక్షలు.

తెలంగాణా ప్రాంతంలో నాగార్జునసాగర ప్రాజెక్టుకు రు. 2 కోట్లు.

గోదావరి ఉత్తరపు కాలువ రు. 34 లక్షల 75 వేలు.

రామగుండం థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం రు. 102 లక్షలు.

మాచ్‌ఖండ్ విద్యుద్శక్తి ప్రాజెక్టు రు. 8 కోట్ల 81 లక్షల 62 వేలు.

తుంగభద్ర విద్యుదుత్పత్తి కార్యక్రమానికి రు. 1 కోటి 86 లక్షల 23 వేలు.

చిత్తూరులో విద్యుదుత్పత్తికి రు. 36 లక్షల 92 వేలు.

నెల్లూరులో విద్యుదుత్పత్తికి రు. 7 లక్షల 50 వేలు.

నిజాంసాగర్ జలవిద్యుదుత్పత్తి ప్రాజెక్టుకు రు. 17 లక్షల 70 వేలు.

దేవనూరు హైలెవల్ వర్క్సు రు. 5 లక్షలు.

తెలంగాణా ప్రాంతంలో గ్రామీణ విద్యుచ్ఛక్తి వ్యాప్తికి రు. 36 లక్షల 50 వేలు.

సాగర్ విద్యుచ్ఛక్తి సహకార పునర్నిర్మాణం రు. 41 లక్షల 40 వేలు.

తెలంగాణా జిల్లాలలో విద్యుచ్ఛక్తి పథకాలకు రు. 8 లక్షల 11 వేలు.

జల విద్యుత్ పథకాల పరిశీలన కార్యక్రమానికి రు. లక్ష 50 వేలు.

పరిశీలన సర్వేశాఖ రు. 8 లక్షల 94 వేలు.

భవన నిర్మాణం

భవన నిర్మాణాల పద్దుల కింద 4 కోట్ల 86 లక్షలు పెట్టుబడి కేటాయించారు. ఇందులో చాలా భాగం ప్రస్తుతం కొనసాగుతున్నవి పూర్తి చెయ్యడానికే వినియోగిస్తారు.

ఇందులో రు 70 లక్షలు మాత్రం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద రెండోపార్టు పద్దులకు సంబంధించిన పెట్టుబడికి కేటాయించారు. ఇందులో ముఖ్యమైనది పుయ్యూరు, విశాఖపట్నం, తిరుపతి, కాకినాడల్లో పాలిటెక్నిక్‌లకు రు 15 లక్షలు.

వివిధ కళాశాలలూ పాఠశాలలకు భవనాల ఆటస్థలాల నిర్మాణానికి రు 6 లక్షల 88 వేలు ఉంది.

శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాల భవనాలకు రు 8 లక్షలు.

పెంటపాడు వేకేషనల్ శిక్షణ ఉన్నత (పోస్ట్‌గ్రాడ్యుయేట్) కళాశాల భవనాలకు రు 1 లక్ష 29 వేలు.

ఇంజనీరింగు కళాశాలల అభివృద్ధికి రు 1 లక్ష 80 వేలు.

బాలభటోద్యమాభివృద్ధికి గ్రాంటు రు 1 లక్

బెంగాల్ కెమికల్ వారి

గోల్డెన్ అమ్లా

తలనూనె

వారి వాణ్యత, సువాసన పాటిస్తారని, ప్రత్యేకంగా శిరోజములను పెంచుటకు శ్రేష్ఠమైనది.

●

నేటినుండి వారపత్రికలు పెంచలు పెట్టుండి. పెద్ద సీసా అన్నిటి లోను దొరకును.

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాన్పూర్.

మద్రాసు స్టేటు డిస్ట్రిబ్యూటర్లు:- మెసర్స్. ఆర్. ఎన్. గౌతమ్ & కంపెనీ. కొత్త, బందరుపేట, మద్రాసు.

ఆంధ్ర స్టేటు డిస్ట్రిబ్యూటర్లు:- మెసర్స్. సత్యనారాయణ ఫార్మసీ, విజయనగరం & మచ్చుకోటి, విజయవాడ-1

హైదరాబాదు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

ది 6-4-57 తేదీ శుక్రవారము పా॥ 4-30 గంటల వరకు కాశీబాగ హైదరాబాదు మూసారం మెంటినెంస ఇంజనీరింగు వారి ఆఫీసులో పేపరు నుంచి పొందగలరు వరకు మెటీరియల్ పేరుమీద పేరు పేరిన మెందర్లు తీసుకోబడును. అరోజు పొద్దు 4.45 నిముషములకు మెంటరు తెరవబడును. 26-2-57 నుండి 4-4-57 వరకు ఆఫీసు పనివేళలు కాకుండా పెట్టు పనివేళ రు. 25-12-6 కాపీలిస్తారు. పెంటు, పెపరు పేరిజరల్ ఇంజనీరింగు హైదరాబాదు వారిపేర "Mi Other requirements" క్రింద ఆయా కట్టిన పేరుతో పరిధిలోపల పంపిన వారికి ఇవ్వబడును. ఈ సామాన్య ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడును.

ఈ పనికి కేటాయించిన ప్రభుత్వ ధరావత్తు సొమ్ము రు. 3075/-

పని పూర్తి చేయుటకు కాలము 30 రోజులు.

మూసారం మెంటినెంస ఇంజనీరు, హైదరాబాదు, 1 క సర్కిల్, కాశీబాగ.

అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెర పోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత ప్రమాదకరమైన వ్యాధి అంటే, దీని వలన అరోగ్యాలు మృత్యువుకు అవకాశమౌతుంటాయి. ఈ జబ్బు అనేకులలో ముప్పుమైనది. ఎక్కువగా వారసత్వం, అతి, తరచుగా చక్కెరతో గాని, లేక చక్కెర లేకుండగాని మూత్రం బయట పెరలటము, దురద మొదలైన వని ప్రధాన రూపము. అనేక వంశపారంపర్యం వలన రోగము వలితంగా తయారు కావడమే. దీన్ని వారసత్వం వల్ల వేరుకు వేరు సంక్రమించుకుంటుంటుంటుంది. బయటపడ్డాడు దీన్ని వారికి రెండవతరం మూడవతరాలలో నుండే మూత్రంలో చక్కెర తగ్గించి, అత్యధిక మూత్రం కూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేడా ఇస్తుంది. దీనికి వత్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.

50 మిల్లు బుడ్డి అరిదు రు. 6-12-0 అ. ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory (A.P.)

P. O. Box No. 587, Calcutta



జలుబులను మరియు చలిని అపుటకు

పెప్స్ వేసుకోండి

ఇంటి, రబ్బి, దగ్గు, గొంతు నొప్పి, ఇన్ఫ్లుయంజా లేక రొమ్ము పడిపోవుట నిమ్మోం కనిపించగానే పెప్స్‌ను వేసుకోండి. పెప్స్‌లో కనుగొనబడిన అంటు నిరోధక పదార్థాలు, గుండెను, ఊపిరి తిత్తులోకి లోతుగా చొచ్చి-త్వరగా ప్రమాదకర క్రిములను నశింపజేయును—మంచితో గొంతుక నొప్పుల రహిత పెంచుతుంది—రేగిన నొప్పిని శమనపర్చి వేయును డాక్టరు పెప్స్‌ను సిఫారసు చేసి జూస్తారు. పిల్లలు, పెద్దలు కూడ వేసుకోవచ్చును, ఇంది ప్రమాదకర ఓషధులేవు.

PEPS

పెప్స్ గొంతు మరియు గుండెకు అంటు నిరోధక మిశ్రమం

FPY-41-TEL

ఆర్. ఎన్. ఎల్. ఇండస్ట్రీస్,

తరి, సైనస్సుబాయక్ విధి, మద్రాసు-3.

Printed and Published for Nageswara Rao Estate (private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhuprasad.



నంబుటూరు హిందూకళాశాల సంఘసేవాసమితి వార్షికోత్సవంలో, సమితి కార్యదర్శి మూర్చున్నవారిలో శ్రీబండా రామకోటేశ్వరరావు(ఎడమనుండి అయిదు) వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తున్న శ్రీ పి. లక్ష్మణరావు (ప్రభుత్వ వైద్యశాల-ఎడమనుండి రెండో మొదటి) అధ్యక్షత వహించిన శ్రీ పి. లక్ష్మీపతి (జాయింటు డి.ఇ.ఓ.-ఎడమనుండి పది) బహుమతులు పంచిన మిస్టర్ ఎలిజబెత్ (ఆంధ్ర క్రైస్తవ కళాశాల-ఎడమనుండి పదకొండు) కళాశాల ప్రిన్సిపాల్. సమితి అధ్యక్షులు శ్రీ పి. సుబ్బారావు, (ఎడమనుండి పద్నాలుగు) సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఉపేంద్రకార్య (ఎడమనుండి పదిహేను) గారలు.

ఆల్జీరియా నాయకుడు వస్తే...

ఉత్సవంలో ప్రాన్సు పాల్గొనదు.

ట్యూనిస్, మార్చి 20: ట్యూనీషియా ప్రథమ స్వాతంత్ర్యోత్సవానికు ఆల్జీరియా జాతీయ నాయకుడు శ్రీ ఫెర్‌హాత్ అబ్బాస్ హాజరైతే, తాను పాల్గొనేది లేదని ట్యూనీషియా ప్రభుత్వానికి ఇక్కడి ఫ్రెంచి రాయబారి తెలియజేశారు.

శ్రీ హబీబ్ బోర్గిబా నాయకుడు నిర్వహించే శ్రీ అబ్బాస్ ఇక్కడకు వచ్చి మొరాక్కో ప్రధానికి ఆహ్వానం ఇచ్చేందుకు ట్యూనీషియా ప్రధానితో సమావేశానికి వచ్చారు. ఈ సమావేశానికి ఫ్రెంచిమంత్రి శ్రీ పిగ్నెట్ కూడా వచ్చారు కాని ఆల్జీరియా నాయకులను చూడడానికే తిరిగి వెళ్లిపోయారు. ఆల్జీరియా నాయకులు వెళ్ళిపోయేవరకు ఫ్రెంచి ప్రతినిధులను తీసికొని వచ్చే విమానాన్ని కూడా దింపలేదు.

ప్రచండయుద్ధంవస్తే...

రష్యా అణ్వస్త్రాలు ప్రయోగిస్తుంది

మాస్కో, మార్చి 20: ప్రచండ యుద్ధంవస్తే, అణ్వస్త్రాల ప్రయోగం తప్పదని రష్యా రక్షణమంత్రి మార్షల్ జుకోవ్ ప్రకటించారు.

అణ్వస్త్రాలను నిషేధించవలసిన అంతర్జాతీయ ఒప్పందం క్రమంగా సాధారణ ఆయుధాలు తగ్గిపోయి అణ్వస్త్రాలే ఎక్కువగా అయ్యాయి. ఇంక అణ్వస్త్రాలు ప్రచండ యుద్ధంవస్తే అణ్వస్త్రాల ప్రయోగం తప్పని పరిస్థితి.

పోలియో టైపాయిడు వంటి రోగములకు కాక అణుయుద్ధం సంభవిస్తే పోరాటానికి సమర్థంగా శిక్షణ ఇవ్వడం తప్పదు. ఏ క్షేత్రంలో ఎక్కడ ఎన్నాళ్ళపాటు పోరాటం చెయ్యవలసి వచ్చినా రష్యా సైన్యాలు కున్నది. అణుయుద్ధానికి కూడా తమ సైన్యాలు శిక్షణ పొందుతున్నాయి. అవసరమైతే క్షేత్రంలో కూర్చివెయ్యడానికి ఇవే ప్రయోగించవచ్చునని శ్రీ జుకోవ్ అన్నారు.

బ్రిటిష్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

లండన్, మార్చి 19: వచ్చే శనివారంనుంచీ సమ్మెచేయాలని 30 అక్షలక్షల మంది ఇంజనీరింగ్ కార్మికులు నిర్ణయించారు. కాకా నిర్మాణకేంద్రాలలో ప్రారంభమైన సమ్మెతో ఇంజనీరింగ్ కార్మికులు కూడా కలియడంతో దేశంలో తీవ్ర పరిస్థితి ఏర్పడుతుంది. జీతాలు పదో వంతు పెంచాలని వీరు సమ్మెచేస్తున్నారు.

గత శనివారంనుంచీ పొగ తున్న నాకా నిర్మాణ కార్మికుల సమ్మెను విరమింపచేయాలని ప్రభుత్వం కార్మిక నాయకులతో సమాలోచనలు జరుపుతోంది. కార్మిక శాఖామంత్రి శ్రీ మాక్లియోడ్ నాకా కార్మికుల నాయకులతో ఈ రాత్రి సంభాషిస్తున్నారు. ఇంజనీరింగు కార్మిక ప్రతినిధులతో ఈయన రేపు మాట్లాడుతారు.

యూరప్‌లో బ్రిటిష్ సైన్యం తగ్గింపు

లండన్, మార్చి 19: పశ్చిమ యూరప్‌నుంచి బ్రిటన్ కొంతమంది సైనిక సిబ్బందిని ఉపసంహరించు కోవాలనుకుంది. కాని మంత్రి మండలి పరిమితంగానే ఉపసంహరించాలని నిర్ణయించింది. తిరువాతి తిరిగే అణ్వాయుధాలలో పరిస్థితులు సమీక్షించే అట్లాంటిక్ కూటంతో తుదినిర్ణయం చేస్తుంది. ఈ లోగా ఈ నేడాది (1957-58)లో 13,500మందిని ఉపసంహరించడానికి బ్రిటన్ నిశ్చయించింది.

అల్మోరా, మార్చి 19: ఉత్తరప్రదేశ్‌లో అల్మోరా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ పురిని చౌధరీచెర్లి 12 వేల వోట్ల అధిక్యంతో భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అటల్ బిహారీవాజ్‌పాయ్‌పై విజయం సాధించారు.

కూచిపూడి నేపథ్య శాస్త్రాలలో అమెరికా వాణిజ్య ప్రతినిధులు—మధ్యన నిల్చిఉన్నవారు ప్రతినిధివర్గ నాయకులు శ్రీ ఫోర్స్న

ఆంధ్రనుంచి లోక్‌సభకు ఎన్నికైనవారు

శ్రీయుత పాలకే బాబయ్యగారి (ఏలూరు)

శ్రీ కొంబా జానకిరెడ్డి (ఒంగోలు)

డా॥ అప్పారావు (కొవ్వూరు)

దక్షిణాది గాజుఫ్యాక్టరీలు

మచిలీపట్నం, మార్చి 20: "ఉత్తరాదిన గాజు పాత్రలు తయారు చేసే కర్మాగారాలు పొగడ్తలకు పాత్రలవుతున్నందుకు జాతితో దక్షిణాది కర్మాగారాలు పోటీపడలేకుండా వున్నాయి. అందువలన భారత ప్రభుత్వం దక్షిణాది కర్మాగారాలకు ఏదో విధంగా సహాయం చేయటం అవసరం. పిపెంటు ఇనుము పలిసే బొగ్గును కూడ దేశం అంతటా ఒకే ధరకు సప్లయి చేయాలి" అని దక్షిణ భారత గాజు సామగ్రి ఉత్పత్తి దార్ల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. పి. జుకూల్ ఒక సూచన చేశారు.

గత ఆదివారం పరయాణి గ్లాస్ ఫ్యాక్టరీ వద్ద జరిగిన దక్షిణ భారత గాజు సామగ్రి ఉత్పత్తిదార్ల సభకు శ్రీ జుకూల్ అధ్యక్షత వహించారు. సాంకేతిక నిపుణులు ఫ్రాంక్, ఎస్పీ విజయను, ఫెల్టను, భారతప్రభుత్వ అభివృద్ధి శాఖకు చెందిన శ్రీ ఖన్నా, రాష్ట్ర, పరిశ్రమల డైరెక్టరు శ్రీ పలనియప్పన్, చిన్న పరిశ్రమల డైరెక్టరు రామచంద్రరావు, తదితర ఉద్యోగులు హాజరయ్యారు.

పెంపిరి జీతాలు ఇవ్వవలసి వున్నందువలన సాంకేతిక జ్ఞానంలో వెనుకబడి నందువలనూ దక్షిణాదిన తోపరిశ్రమ పైకి రావటం లేదనికూడ శ్రీ జకూల్ స్వాగతం ఇస్తూ చెప్పారు.

ఈ పరిశ్రమ దక్షిణాదిన నిలబడాలంటే సకాలంలో బొగ్గు, సోడా ఇంకా తదితర ముడిపదార్థములను సప్లయి చేయటం అవసరం అని శ్రీ జకూల్ విజ్ఞప్తి చేశారు.

ఈ పరిశ్రమ నశించకుండా వుండాలంటే కొలిమి నిర్మాణమును అభివృద్ధి చేయటం, గాజు పుట్టిత్తికి మేలుకరం మూసలను వాడటం, వ్యాపారంలో పోటీని నిర్మూలించటం అవసరం అని సాంకేతిక నిపుణులు సహకారమునకు కృతజ్ఞత తెలుపుతూ చెప్పారు.

జీవనవ్యయాన్ని బట్టి కరువుభత్యం పెంచాలి

జీతాన్ని బట్టి తేడా చూపకగదని

ఆంధ్ర ఎన్. జి. ఓ ల విమర్శ

హైదరాబాదు, మార్చి 20: వంద రూపాయలలోపు జీతమువచ్చే ఉద్యోగులకు ప్రభుత్వం ఇవ్వదలచిన కరువుభత్యం పరిమితిపోవటం అల్లరుండగా ఈ నిర్ణయం జీతాన్ని బట్టి ఉద్యోగులలో చీలికలు తీసుకుని వస్తున్నదని శ్రీ అక్కిల సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగులసంఘం సర్వసభ్య సమావేశంలో చెప్పారు.

నిన్న సాయంత్రం కేంద్ర సచివాలయం ఆవరణలో జరిగిన సభకు శ్రీ గోవిందరాజులు పిళ్లే అధ్యక్షత వహించారు.

నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కోర్కెలు న్యాయమైనవని ప్రభుత్వం భావించే ఎడల డబ్బు లేదనే వాదం సబబుగాదని ఏదోవిధంగా డబ్బు సమకూర్చుకోవాలని శ్రీ సత్యనారాయణ అన్నారు.

డబ్బు లేకపోవటం ఆపేది ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే పట్టలేదని, ఆ పలుకోం యావత్తు సమకబడేవుందని శ్రీ గోవిందరాజులుపిళ్లే చెప్పారు. పరిపాలన సమర్థంగా వుండాలంటే పని చేసేవారికి కడుపునిండా తిండి అయినా వుండాలని జీవన మౌల్యమునకు అనుగుణముగ కరవుభత్యం ఇవ్వాలనే నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కనీసకోర్కె అని న్యాయమైందని, రాష్ట్ర ఆర్థికస్థితి అంతి సీరవంగా వుంటే కేంద్రం ఎందుకు సహాయానికి రాకుండావుంటో అర్థంకాకుండా వుందని శ్రీ పిళ్లే అన్నారు.

అంతట శ్రీ పి. ఎస్. రావు "ఆంధ్ర తెలంగాణా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల మధ్య జీతాల్లో వున్న తేడాను తొలగించి జీవనమౌల్యం మూలకనుబట్టి కరవుభత్యం ఇవ్వాలని" కోరుతూవున్న తీర్మానమును ప్రతిపాదించారు.

ఈ పరిస్థితులలో ప్రభుత్వంవారు ఇవ్వదలచిన ఆ స్వల్ప కరవుభత్యం పెంపకానికి జీతాన్ని బట్టి తేడాలు చేయటం అతి గర్హనీయమనీ, అందువలన ఉద్యోగులలో నీతి చచ్చిపోతుందని శ్రీ రావు అన్నారు.

తీర్మానమును బలపరుస్తూ తమ న్యాయమైన కోర్కెలను నెరవేర్చుకొనుటకు సంఘబలమును సంపూర్ణముగా వినియోగించుకోవాలని శ్రీ ఎస్. బుచ్చిరాజు ఉద్యోగులకు విజ్ఞప్తిచేశారు.

ఈ తీర్మానంలోకల్ల ముఖ్యమైంది ప్రతి ఒక్క పట్టణము ముఖ్య మంత్రి బసకు యాత్రగవెళ్లి తీర్మానమును అందజేయాలనేదేనని, ఇచ్చింది పుచ్చుకుని రావలసిన దానికి పోరాడాలని, కొంతమంది ఉద్యోగులకు కరవుభత్యం తగ్గించటంతలన సమస్య పరిష్కారం కాలేదని కనుక ప్రభుత్వం వెంట నడవాలని తెలియజేశారు.

జీతభత్యాలను బట్టి కరువుభత్యాన్ని సంస్కరించటం అవసరమని శ్రీ బుచ్చిరాజు చెప్పారు.

శ్రీయుతులు ఆర్. ఎస్. సుబ్రహ్మణ్యం, ఎమ్. శేషవరాయుడు పెట్టి, శ్రీ ఎస్. రామమూర్తి కూడ మాట్లాడిన తర్వాత సభికులు శ్రీ సుబ్రహ్మణ్యం వారి మూలాలు చించిన స్వల్ప సవరణలతో తీర్మానమును ఏకగ్రీవముగ ఆమోదించారు.

తర్వాత తీర్మానమును సమర్పించి పోవలసిన ఉద్యోగులు ముఖ్యమంత్రి ఇంటికివెళ్లి తీర్మానమును సమర్పించారు. సమావేశానికి జిల్లా నుండి వచ్చిన 20 మంది ప్రతినిధులలో కనీసం 1000 మంది పైగా హాజరయ్యారు.

కైరో, మార్చి 20: ఈ జిల్లాలో త్వరలో ఎన్నికలు జరుగుతాయని, దాంతో మొదటే పక్షంలో జాతీయ ప్రజాప్రతినిధి సభ ఏర్పాటవుతుందని, ప్రభుత్వ ప్రతినిధి చెప్పాడంచారు. ఈ రాత్రి జాసర్ అధ్యక్షతన 24 గంటల పేపు మంత్రివర్గ సమావేశం జరిగిన అనంతరం, ప్రభుత్వప్రతినిధి యీ విషయం తెలియజేశారు.

నేటి సౌందర్యము

నేటి తారలలో కొత్త ఫ్యాషన్ వచ్చింది. ఇవి అందమైన డిజైనుతో మరీ చిన్నవైనవి లలో వుంటాయి



SANDOW

సాండో

నం 3652 అందమైన కాండో మోడర్ పరైవపైలో మూవబుల్ది. 15 జాయర్ లెవర్ మూవెంటు, 20 మైక్రోన్స్ రోల్డ్‌గోల్డ్ ప్రేటు, వైటెన్ లెవ్ స్టీల్ బ్యాక్ కేసు.

రు. 224/-

FAVRE-LEUBA

AND COMPANY PRIVATE LIMITED

ఫేవర్-లూబా & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి • కలకత్తా

పి. బి. నెం. 845 పి. బి. నెం. 474

విజయవంతమైన 11 వవారం

అన్నపూర్ణా వారి...

తోడికోడళ్ళు

డైరెక్షన్ అక్కిరాజు సుబ్బారావు

తోడికోడళ్ల పెండిలెర పరం ద్వితీయమూర్తులు పెంచుకొనగ

వెం 6-6-6

—నవయుగ. బోర్డేజి అవసరం.

'గౌతమబుద్ధ' పటచిత్రపు తెలుగు కామెంటరీ 100 పేజీలతో, చక్కని ముఖచిత్రముతో తయారగుచున్నది.

ప్రతులకు: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ - 2

ఏకెంట్లూరు కమీషన్ ఇవ్వబడును.









అలసట మీ విధులను మరచేలా చేసినపుడు

పని అధికం అయినప్పుడు అలసట పోవటానికి పోషకమైన పానీయం కావలసినప్పుడు, పోషకమైన పానీయం అంటే పాలతో కలిపి తాగగలిగిన ఆరోగ్యకరమైన పానీయం. అది పాలు అనగానే మీకు చేదు గోయిదు కలుగుతుంది. అలాంటి పాలు తాగడం ప్రయాసతో కూడుకొని ఉంటుంది. అలాంటి పాలు తాగడం ప్రయాసతో కూడుకొని ఉంటుంది. అలాంటి పాలు తాగడం ప్రయాసతో కూడుకొని ఉంటుంది. అలాంటి పాలు తాగడం ప్రయాసతో కూడుకొని ఉంటుంది.

½ పౌను, 1 పౌను మరియు 2½ పౌనుల సీసాలలో దొరకును

హార్లిక్స్

అధిక పోషణగల ఉత్కృష్టమైన పాల ఆహారము